

నీ కోసం జీవిస్తే నీలోనే నిలిచిపోతావు..
అదే జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు
- డా. బీఆర్. అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.
మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 160 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (20-08-2023) | పేజీలు : 9


# దెయ్యమై పీడిస్తున్న జగన్

- అతనికి అదృష్టం అందలం ఎక్కిస్తే... బుద్ధి బురదలో ఉంది
- ఎన్ని వేషాలు వేసినా జగన్ మ మరో ఆరు నెలలు భరించక తప్పదు
- ప్రజలు చైతన్య కెరటమై వస్తున్నారు.. సింహాసనం ఖాళీ చెయ్ జగన్
- కొండలపై ఉండాల్సింది దేవుళ్లు... క్రిమినల్స్ కాదు
- విశాఖ స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణపై మాట్లాడలేని అసమర్ధుడు జగన్
- పార్లమెంటులో ప్ల కార్డులు కూడా పట్టుకోలేని దైన్యంలో ఎంపీలు
- నాకు మద్దతుగా నిలవండి... కేంద్ర పెద్దలను ఒప్పించి తీరుతా
- రౌడీ ఎంపీ అడ్డగోలు నిర్మాణాలను ప్రభుత్వం మారగానే కూల్చేస్తాం..
- బ్యాంకులు, కొనుగోలుదార్లు రిస్క్ చేయవద్దు
- ప్రజా సమస్యల సాధనకే నా మొదటి ప్రాధాన్యం
- జనసేన ప్రభుత్వంలో గ్రామ పంచాయతీల బలోపేతం
- గాజువాక వారాహి విజయయాత్ర బహిరంగసభలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్



విశాఖపట్నం, (జనస్వరం) : 'ఎన్నికల ముందు బుగ్గలు నిమురుతుంటే, కనిపించిన వారిందరికీ ముద్దులు పెడుతుంటే దేవుడొచ్చాడనుకున్నారు. జగన్ రెడ్డిని నమ్మారు. 151 సీట్లను ఇచ్చి దేవుడుకి దణ్ణం పెట్టారు. జగన్ పాలన మొదలయ్యాక ప్రజలకు అర్ధం అయింది.. ఈయన దేవుడు కాదు.. దెయ్యమై భుజాల మీదకెక్కాడు అని తెలుకున్నారు. జగన్ కు అదృష్టం అందలం ఎక్కిస్తే... బుద్ధి బురదలోకి లాక్కెళ్లింది. జగన్ ను ప్రజలు మరో ఆరో నెలలు భరించక తప్పదు. జగన్ ఎన్ని వేషాలు వేసినా ప్రజలు చూస్తూ ఉండక తప్పదు. వచ్చే ఎన్నికల్లో మాత్రం మనసులో ఆ దెయ్యం మీద ఉన్న కోపాన్ని ఓట్ల రూపంలో వేసి తరిమికొట్టండి' అని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. వారాహి విజయయాత్రలో భాగంగా ఆదివారం గాజువాకలో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "విశాఖపట్నం స్టీల్ ప్రైవేటీకరణ సమస్య మీద జగన్ కేంద్ర పెద్దలతో మాట్లాడలేదు. వారి వద్దకు వెళ్లి సొంత గనులు కేటాయించమని అడగలేదు. ఎందుకంటే భయం. విపరీతమైన భయం. చుట్టూ అవినీతి కేసులు... హత్యలు చేయించిన చరిత్రలు... భూములు కాజేసిన ఘనతలు ఉన్న వాడికి భయం కాక ఇంకేం ఉంటుంది..? కానీ నేను కేంద్ర పెద్దలతో మాట్లాడాను. విశాఖ స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణ అంశం తెరపైకి రాగానే, ఢిల్లీ వెళ్లి నాకున్న పరిచయాలతో కేంద్ర పెద్దలను కలిశాను. స్టీల్ ప్లాంటు అనేది కేవలం ఓ పరిశ్రమ కాదని, 32 మంది ప్రాణ త్యాగాలతో ముడిపడి ఉన్న భావోద్వేగ అంశమని కేంద్ర పెద్దలకు తెలియజేశాను. ఈయనకు 22 మంది ఎంపీలను ఇచ్చినా ఒక్కసారి కూడా కనీసం పార్లమెంటులో తన సభ్యుల చేత ప్ల కార్డులు పట్టించలేకపోయాడు. విశాఖ స్టీల్ ప్లాంటు మనకు ఎంత అవసరమో చెప్పలేకపోయాడు. 1970ల నుంచి మూడు తరాలుగా విశాఖ ఉక్కు- ఆంధ్రా హక్కు అనే నినాదాన్ని ఇప్పటికీ మన గుండెల్లో ఉండిపోయింది. దాన్ని కనీసం కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి అంటే.. చట్టసభల్లో మాట్లాడాలి అంటే తగిన ఎంపీల బలం నాకు లేకపోయింది. ప్రధాని నరేంద్ర మోదీ కానీ, హోం మంత్రి అమిత్ షా కాని నేను చెప్పిన మాట వింటారు.. ఆలకిస్తారు. అయితే చట్టసభల్లో ఈ అంశాలపై మాట్లాడే అవకాశం జనసేనకు లేకపోయింది.

**విశాఖ స్టీల్ ప్లాంటు సమస్యపై ప్రాధేయపడటానికైనా సిద్ధం**

ప్రజలు నెత్తిన పెట్టుకున్న వైసీపీ ఎంపీలు మాత్రం పార్లమెంటులో నోరు ఎత్తరు... కనీసం మాట్లాడరు. చివరకు నన్ను మాట్లాడమని సలహా ఇస్తారు. నేను కచ్చితంగా ప్రజలకు సంబంధించిన సమస్య కోసం ఎవరినైనా కలిసి మాట్లాడతాను. అవసరం అయితే ప్రాధేయపడతాను... చివరికి అదీ కాకుంటే కేంద్ర పెద్దల కాళ్లు పట్టుకొని అయినా విశాఖ స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణ కాకుండా నా శక్తి మేరకు కృషి చేస్తాను. జగన్ తన కేసుల కోసం, తన పనుల కోసం, కుటుంబసభ్యుల కోసం, కాంట్రాక్టుల కోసం కాళ్లు పెట్టుకుంటారే తప్ప... జనం సమస్య మీద కాదు. నేను జనం కోసం పని చేస్తాను. వారికి సమస్య వస్తే దేనికైనా సిద్ధంగా ఉంటాను. 2019లో సైతం నేను ఎంతగానో అభిమానించే నరేంద్ర మోదీనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా విషయంలో విభేధించిన వాడిని... అలాగే అప్పటి ప్రభుత్వం చేసిన కొన్ని ప్రజా పాలసీలను వ్యతిరేకించి బయటకు వచ్చిన వాడిని. నాకు ప్రజలే మొదటి ప్రాధాన్యం. వారి సమస్యలే మొదటి అజెండా. కేంద్ర పెద్దలు సైతం ఏదైనా ప్రజలకు సంబంధించిన సమస్యలు చెబితే కూలంకషంగా వింటారు. ప్రధానమంత్రి కానీ, హోంమంత్రి, ఇతర పెద్దలు సైతం ప్రజల సమస్యలపై మాట్లాడితే కచ్చితంగా స్పందిస్తారు. వ్యక్తిగత, స్వలాభం సమస్యల మీద మాట్లాడితేనే వారు దగ్గరకు రానివ్వరు. వైసీపీ నాయకుడు ఎప్పుడు ఢిల్లీ వెళ్లినా ప్రజల సమస్యల మీద మాట్లాడితే కదా... అక్కడున్న వారికి తెలుస్తుంది. ఎప్పుడైనా విశాఖ రైల్వే జోన్ గురించి మాట్లాడారా?

**రాష్ట్ర ఎంపీలు మన పరువు తీస్తున్నారు**

ఏ ఒక్క రోజు ప్రజా సమస్యల మీద, రాష్ట్ర ప్రయోజనాల మీద పల్లెత్తు మాట మాట్లాడని రాష్ట్ర ఎంపీలు అంటే ఢిల్లీ వర్గాల్లో ఓ రకమైన భావన ఉంది. ఎంపీలంతా వ్యాపారులు, పైరవీకారులే తప్ప ప్రజా సమస్యలు పట్టించుకోరని ఢిల్లీ పెద్దలు భావిస్తారు. ప్రజా పాలసీలు, విధానాలు మన ఎంపీలకు పట్టవని అనుకుంటారు. తమిళనాడులోని సేలం ఉక్కు పరిశ్రమను రక్షించుకోవడానికి తమిళనాడులో రాజకీయ పక్షాలన్నీ ఏకమై జరిపిన పోరాటం విజయం సాధించింది. ఒడిశా ప్రజాప్రతినిధుల ఐక్యతతో అక్కడికి నిధులు సాధించుకుంటున్నారు. మన ఎంపీలు మాత్రం కనీసం ప్రజలకు అవసరం అయిన సమస్య మీద కూడా మాట్లాడిన పాపన పోవడం లేదు. సొంత గనులు కేటాయిస్తే విశాఖ స్టీల్ ప్లాంటు కచ్చితంగా లాభాల్లోకి వస్తుంది. ప్రైవేటు స్టీలు

మిగతాది 4 లో ...

## గాంధీ విగ్రహాన్ని మాయం చేసిన గాడ్సే ఎవరు ?



**విజయవాడ (జనస్వరం) :** జనసేన పార్టీ డివిజన్ అధ్యక్షులు సిగినం శెట్టి రాము గుప్తా ఆధ్వర్యంలో వివిఎంసి ఆవరణలో మాయమైన మహాత్మా గాంధీ కాంస్య విగ్రహాం గురించి వన్ టౌన్ లోని కాళేశ్వరం మార్కెట్ వద్ద గల గాంధీ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నగర అధ్యక్షులు పోతిన మహేష్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా పోతిన మహేష్ మాట్లాడుతూ మున్సిపల్ ఆఫీస్ సమీపంలో వుండవలసిన గాంధీ విగ్రహం ముక్కలు చేసి కరిగించి స్థానిక ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ రావు రోశయ్య విగ్రహం తయారు చేశారని పెద్ద ఎత్తున వార్తలు బయటి వస్తున్నాయని, ఈ అంశం మీద మున్సిపల్ కమిషనర్ స్పందించడం లేదని, మహాత్మా గాంధీ విగ్రహం మాయమైతే వైసిపి నాయకులు గాని మున్సిపల్ కమిషనర్ గాని స్పందించడం లేదంటే వీరికి మహాత్మా గాంధీ విగ్రహం మాయం చేసిన ఘటన మీద పూర్తి అవగాహన ఉందని, గాంధి విగ్రహం మాయం చేసిన గాడ్సేకి మున్సిపల్ కమిషనర్ మీరు ఎందుకు వత్తాసు పలుకుతున్నారో సమాధానం చెప్పాలని గాంధి విగ్రహం మయం అయితే మీరు ఎందుకు విచారణ చేయమని పోలీస్ కమిషనర్ని కోరలేదు అంటే మీరే అధికార పార్టీ నాయకులకు గాంధీ విగ్రహాన్ని ముక్కలు చేసి కరిగించి రోషయ్య విగ్రహం తయారు చేసుకోవడానికి సహకరించారని మున్సిపల్ కమిషనర్ దీనికి మీరు సమాధానం చెప్పాలని రాయల్ హోటల్ సెంటర్ వద్ద ఉన్నటువంటి జనసేన పార్టీ దిమ్మను తొలగించడానికి ఆదేశాలు ఇచ్చిన మీరు గాంధీ విగ్రహం కాపాడలేకపోవడం

మిగతాది 9 లో ...



# అబద్ధాల చక్రవర్తి!

అధినేత అద్దంలో చూసుకుంటూ ముసిముసి నవ్వులు నవ్వుకుంటుంటే, సెక్రటరీ వచ్చాడు.

"రావయ్యా సెక్రట్రీ! నీకోసమే చూస్తున్నాను. నిన్న స్వతంత్ర దినం సందర్భంగా మనం ఇచ్చిన స్పీచ్ ఎలా ఉంది?"

"అదిరిపోయింది సార్..."

"నేనడిగింది నీ అభిప్రాయం కాదయ్యా... నువ్వెలాగూ నేనేది చెప్పినా అదిరిందనే అంటావు. జనం ఏమనుకున్నారూ అని..."

"వాళ్ల పరిస్థితి కూడా ఇంచుమించు అదే సార్. ఎలాగూ వినక తప్పదు కాబట్టి విన్నాక తలలూపేశారండి..."

"అంటే మన ప్రసంగంతో ఏకీభవించారంటావా?"

"ఏకీభవించక చేసేదేముందండీ? తమరు ఎక్కడ ఏ ప్రసంగం చేసినా చెప్పేదదే కదండీ? పైగా మీ స్పీచ్ కూడా ఆళ్లకు తెలిసిందే కదండీ? పార్టీ సమావేశమైనా, ప్రభుత్వ కార్యక్రమమైనా, ప్రారంభోత్సవమైనా, బడి పిల్లలు పాల్గొనే సభలాంటిదైనా, ఆఖరికి బారసాలైనా, పెళ్లయినా తమరి ధోరణి అదే కదండీ? ఓ మార్పా, ఓ చేర్పా, ఓ సమయమా, ఓ సందర్భమా? ఇక అందులో కాదనేదేముందండీ?"

"అంతేనంటావా? అయినా అదేంటోనయ్యా సెక్రట్రీ, మైకు మూతి ముందుకు రాగానే మనకి మైకం కమ్మేస్తుందయ్యా. బుర్రలో ఉన్నవన్నీ నోట్లోంచి కుమ్ముకుంటూ బయటకొచ్చే స్తాయి. ఆ తొందర్లో ముందెనకలుండవనుకో. అయినా అన్నీ చెప్పానా లేదా అని అనుమానం వస్తూ ఉంటుంది. అందుకే నిన్ను అడుగుతుంటా. నువ్వయితే మనలో మన మాటగా ఉన్నదున్నట్టు చెబుతావని. ఏమీ మర్చిపోలేదు కద?"

"అబ్బే... ఏదీ మర్చిపోలేదండి. ఓ టేపు రికార్డరు లాగా, ఓ సినిమాలో సన్నివేశంలాగా అన్నీ అలాగే ఉన్నాయండి. తమరి హయాంలో చేసినవెన్నో ఉన్నట్టు, మీరు తప్ప మరెవరూ అంతలేసి పనులు చేయనట్టు, అసలు మీ వల్లనే బడుగుల బతుకులు బాగుపడినట్టు, ఆమాటకొస్తే సామాన్య జనానికి అంతక్రితం ఊపిరి తీసుకోవడం కూడా రానట్టూ, తమరి ప్రభుత్వం వచ్చాకనే గాలి పీల్చుకుంటున్నట్టు... అబ్బబ్బ... ఏం చెప్పారండి బాబూ! వింటున్న నాకే దిమ్మదిరిగిపోయిందంటే నమ్మండి"

"మరి చెప్పొద్దుటయ్యా? ఈ వెర్రి జనానికి ఏదీ పట్టదనుకో. ఇంటికెళ్లగానే అన్నీ మర్చిపోతారు ఎర్రెదవలు. అందుకే పదే పదే అదే అదే సోది చెబుతూ ఊది ఊది ఊదరగొడుతూ ఉంటా. అయినా ఆళ్ల బుర్రల్లోకి ఎక్కిందో లేదో డౌటేననుకో..."

"ఎక్కకేం చేస్తుందండీ. అందుకే మీరు చెబుతూ ఉంటే ఎవరూ నోరెత్తలేదండి. అసలు ఇంతలేసి అభివృద్ధి పనులు మన చుట్టూ జరిగిపోయాయా, మన బతుకులన్నీ ఇంతలా బాగుపడిపోయాయా, మన రాష్ట్రం మరీ ఇంతగా వెర్రెత్తినట్టు ప్రగతి దారుల్లో పిచ్చి పరుగులెట్టేస్తోందా, కాస్తయినా వెనకా ముందూ చూసుకోకుండా ఎదిగిపోతోందా, అసలు బడుగులనేవారు లేనే లేరా, సామాన్యులందరూ అసామాన్యులైపోయారా, పేదరికమనేది పేరుకైనా లేదా.. అని ఒకటే దిగ్భ్రాంతికి గురయిపోయారండి. కొయ్యబొమ్మల్లా అందరూ మాన్పడిపోయారంటే నమ్మండి. ఆ షాక్‌లో పడి గుడిసెకెళ్లి నేల మీద చింకి చాప పరుచుకుని పడుకున్నాక కూడా భ్రమలు తొలగవనుకోండి. ఆ మత్తులో, ఆ మైకంలో స్వర్ణయుగం అంటే ఇదేనని నిద్రలో కలవరించినా ఆశ్చర్యంలేదండి. ఆయ్..."

"హ...హ్హా...హ్హా! మనకి కావలసిందదేనయ్యా. ఈ వెర్రి జనాన్ని ఎప్పుడూ మత్తులో ముంచెత్తాలయ్యా. లేకపోతే ఏమరిపోతారు. ఆళ్లు గంజినీళ్లు తాగుతున్నా, అదే పరమాన్నమన్నట్టు నమ్మించాలి. చెమటలు చిందిస్తూ తెగ కష్టపడక తప్పకపోయినా మనవల్లనే ఆ పాటయినా సుఖంగా ఉన్నట్టు భ్రమ కల్పించాలి. నిజానికి అదో కళ అనుకో..."

"అబ్బో... ఆ కళలో తమరి తర్వాతేనండి బాబూ అందరూనూ. అబద్దాన్ని నిజంగా చెలామణీ చేయడంలోనూ, నిజాన్ని దాచిపెట్టి అబద్దాన్ని అలవోకగా అందల మెక్కించడంలోనూ, నిజాన్ని మసిబూసి మారేడుకాయ చేయడంలోనూ, అబద్దాన్ని అలంకరించి తైతక్కలాడించడంలోనూ ... నిజంగా మీరు ఆరితేరిపోయారంటే అందులో ఆవగింజంతయినా అబద్ధం లేదంటే నమ్మండి..."

"వార్నీ... మొత్తానికి నువ్వుండవలసినవాడివయ్యా. ఇంతకీ నా ఉపన్యాసంలో నిజాలూ, అబద్దాలూ తార్ మార్ తక్కిడ మార్ అయిపోయాయంటావ్. ఏదీ ఒక్కసారి ఏది నిజమో, ఏది అబద్ధమో చెప్పి చూడు. నా నైజం నీకెంత మాత్రం అంతుచిక్కిందో చూస్తాను.. అహ.. మనలో మన మాటలే..."

"అమ్మమ్మ... అంతలా నన్ను ఆకాశానికెత్తేయకండి. తమరి నైజం తెలుసుకోవడం నా తరమా? మీ స్పీచ్ విని జేజేలు కొట్టే జనంలాగా నన్నూ జమేయకండి మరి. అయినా తమంత వారు తమరు అడిగారు కాబట్టి చెబుతానండి. ఆనక అబద్దపు కేసులవీ పెట్టించకూడదండి మరి..."

"వ...హా...ర్నీ! భయపడకయ్యా... ఆ కేసులన్నీ ఎగస్పార్టీ వాళ్ల కోసమూ, మనల్ని ప్రశ్నించే వాళ్ల కోసమయ్యా. నీలాగా, నా జనంలాగా ఎర్రిబాగులవాళ్ల కోసం కాదులే. ధైర్యంగా చెప్పు. వింటాను..."

"అమ్మయ్య... అలా భరోసా ఇచ్చారు కాబట్టి సరేనండి మరి. అసలు మిమ్మల్ని మించిన గుండెలు తీసిన బంటు ఎవరుంటారనిపించిందండీ బాబూ మీ ఉపన్యాసం విన్నాక. ఆహా... ఏం చెప్పారండీ? పాదయాత్రల కాలంలో కేంద్రం మెడలు వంచుతానని భ్రమ కల్పించారు కదండీ? మరి ఈ నాలుగేళ్లలో ఏం చేశారండీ? నలభై సార్లు ఢిల్లీ వెళ్లి పెద్దలందరికీ మూడు నామాల వాడి బొమ్మలు చేతిలో పెట్టి మెడలు వేలాడేసుకుని వచ్చేశారండి. మాట్లాడితే మూడు రాజధానులంటున్నారు కానీ, నాలుగేళ్లయినా ఒక్క చోట కూడా రాజధాని నిర్మాణానికి ఇటుకేసింది లేదండి. అవునాండీ? అయినా సరే, స్వతంత్ర దినోత్సవం నాడు మళ్లీ మూడు రాజధానుల మాటెత్తడానికి ఎంత ధైర్యం కావాలండీ తమకి? ఎంత నిస్సిగ్గు నిబ్బరం ఉంటే అలా మాట్లాడగలరు చెప్పండి? ఇహ... గాంధీగారి మాటెత్తి ఆయన కలలు కన్న గ్రామ స్వరాజ్యం తమరి వల్లనే సాకారమైనట్టు ఎంత తెగువగా బొంకారండీ? వింటున్న నాకే బుర్రగిర్రున తిరిగిపోయిందండి బాబూ. ఓ పక్క గ్రామాల్లో సమాంతర వ్యవస్థను ఏర్పాటు చేసి వాలంటీర్లకీ, గ్రామ సచివాలయ సిబ్బందికీ లేనిపోని పెత్తనం కట్టబెట్టి, ప్రజల ఓట్లతో గెలిచిన సర్పంచుల్ని ఉత్సవ విగ్రహాలుగా మార్చేసి కూడా... అంత ధీమాగా బోరవిరుచుకుని మరీ ఎలా బుకాయించారండీ బాబూ? నాకయితే కళ్లు బైర్లు కమ్మాయనుకోండి. అసలన్నింటి కంటే పెద్ద జోకేంటంటేనండీ, ఓ పక్క పోలవరంతో సహా అన్ని జల ప్రాజెక్టులూ తాబేలుతో పందెం కట్టి ఓడిపోతుంటే, తమరు మాత్రం అన్నింటి పనులూ చకచకా సాగిపోతున్నాయని వాగడానికి ఎంత తెగింపు కావాలండి బాబూ? ఆ విషయంలో మీకు జోహార్లండి! అసలది కాదండి బాబూ హైలైటు. సామాజిక న్యాయం అనే మాటకి తమరే అసలైన అర్థం చెప్పినట్టు మాట్టాడారు చూడండి... అందుకెంత తెగింపు ఉండాలండీ? ఓ పక్క పదవులను అత్యధికంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కట్టబెట్టామని చెప్పారు కానీండీ, ఆ పదవుల్లో ఉన్న వారికి చిన్నపాటి నిర్ణయమైనా తీసుకోడానికి అధికారం ఇచ్చారా చెప్పండి? అసలు ఉపముఖ్యమంత్రులను కూడా ఏనాడైనా నోరెత్తనిచ్చారాండీ? ఇక మంత్రుల సంగతి చెప్పేదేముందండీ? వాళ్లందరినీ ఊరేగే విగ్రహాలుగా మార్చేసి, ప్రతి చిన్న విషయం కూడా తమరికి తెలియకుండా పరిష్కారం కానంతగా అధికార కేంద్రీకరణ చేసుకుని కూడా... అబ్బబ్బబ్బ... వికేంద్రీకరణ గురించి, సామాజిక న్యాయం గురించీ అనర్గళంగా స్పీచ్ దంచగలిగారంటే... ఆహా... అది కాదుటండీ, అసలు సిసలు రాజకీయ చాతుర్యం? ఓ పక్క విద్యార్థుల్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తామంటారా? మరో పక్క విద్యావ్యవస్థ మొత్తం గబ్బు పట్టిన సంగతిని మర్చిపోతారా? ఆ మాటకొస్తే... రైతులకు పాదయాత్రల సందర్భంగా మీరిస్తానన్నదెంత, ఇప్పుడిస్తున్నదెంత అనేది చూసుకోకుండా కేంద్రం ఇచ్చే సాయాన్ని కూడా మీరే ఇస్తున్నట్టు బరితెగించి ఉపన్యాసం దంచారు చూడండి... అది కాదుటండీ... అరాచకీయ నైపుణ్యం? ఓ పక్క రైతుల ఆత్మహత్యల్లో మన రాష్ట్రం పైపైకి ఎగబాకుతున్న నిజాన్ని విస్మరించి కూడా ఇలా మాట్లాడారంటే... అసలు ప్రపంచ నీచ రాజకీయ చరిత్రలో ఎవరికుంటుందండి బాబూ ఇంత దబాయింపు? వేర్వేరు కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేశానంటూ ఎంత ఘనంగా గొప్పలు చెప్పుకున్నా, తమరు ఓటు బ్యాంకు కోసం ప్రవేశపెట్టిన నవ రత్నాల పథకాల నిధుల్నే వాటి ద్వారా మళ్లిస్తూ వంచన చేస్తున్ననిజాన్ని మరుగున పరిచారు చూశారా... ఆ గుండె ధైర్యానికి జేజేలండి. అమ్మమ్మమ్మ... అంబేద్కర్ సూక్తుల్ని ఎంత బాగా వాడుకున్నారండి బాబూ. నాకయితే మతిపోయిందంటే నమ్మండి. చేతులకు సంకెళ్లు లేకపోయినా, భావాలకు స్వేచ్ఛ లేకపోతే అది స్వతంత్రం కాదంటూ భలే అబద్దాలు దంచి కొట్టాశారు చూడండి అంతకుమించిన దగాకోరుతనం ఎవరికుంటుందండీ, తమకు తప్ప? అహ... ఓ పక్క తమరి హయాంలో ఎవరికి భావ ప్రకటన స్వేచ్ఛ ఉంది చెప్పండి? నిలదీసిన ప్రతిపక్షాల వారిపై రాజకీయ కక్ష కడతారా, నిజం రాసే పత్రికలపై అక్రమ కేసులు పెడతారా, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపే వారిపై ఉక్కుపాదం మోపుతున్నారా, నిరసన ప్రదర్శన చేసే వారు ఆడవాళ్లని కూడా చూడకుండా ఈడ్చి పారేయిస్తున్నారా, ఎలుగెత్తి ప్రశ్నించే వారిని గృహనిర్బంధాలు, ముందస్తు అరెస్టులంటూ అణచేస్తున్నారా, అసలు ఎవరినైనా నోరెత్తనిస్తున్నారా అంట? ఇంత చేస్తూ కూడా ప్రజల స్వేచ్ఛ గురించి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అంత అలవోకగా నీతులు వల్లించడం ఎవరి వల్ల సాధ్యమవుతుంది చెప్పండి? అసలదీ ఇదీ కాదండీ, అన్నీ మీకు తెలిసి కూడా, మీరు మాట్లాడిన దాంట్లో నిజాలేంటో, అబద్దాలేంటో తెలిసి కూడా, మీ సెక్రట్రీని అయిన పాపానికి నన్ను అమాయకంగా అడుగుతున్నారు చూడండి... ఆహా... ఆహా... ఎంత నంగనాచితనం? ఎంత బరితెగించినతనం? ఒక్క మాటలో చెప్పాలంటే తమరు సాక్షాత్తూ... నిజాలకు పాతరేసే అబద్దాల చక్రవర్తులండి! అబద్దాలు చెప్పి నమ్మించే నిజమైన నీచ రాజకీయ రాజాధిరాజులండి!"

సెక్రట్రీ చెప్పినదంతా ఆనందంగా, తమకంగా, ముసిముసినవ్వులు నవ్వుతూ, తన్మయత్వంతో, తనివి తీరా విన్నాడు అధినేత.

"నువ్వు చెప్పిన విషయాలన్నీ బాగానే ఉన్నాయి కానీ సెక్రటరీ, ఇంతకీ నువ్వు నన్ను తిడుతున్నావా? పొగుడుతున్నావా? సమర్థిస్తున్నావా? వ్యతిరేకిస్తున్నావా?"

"అయ్యా... మీ ఉప్పు తిని బతుకుతున్నవాణ్ని. ఏదో చెప్పమంటే చెప్పాను. నన్ను మాత్రం ఇలాంటి చిక్కు ప్రశ్నలేసి ఇబ్బంది పెట్టకండి మహాప్రభో!"

అధినేత పగలబడి నవ్వేశాడు.

"భయపడకయ్యా సెక్రటరీ! నా వెర్రి ప్రజలెంతో నువ్వూ అలాంటివాడివే నాకు. నేను ఎదగాలంటే నీలాంటోళ్లు ఉండాలయ్యా. కాబట్టి ధైర్యంగా ఇంటికి పోయి రేపు నేను తీసుకురాబోయే స్వర్ణయుగం గురించి కలలు కంటూ పడుకో. పోయిరా"

Source : Janasena Asthra

## ఎడిటోరియల్



# రైతు రుణమాఫీ ఎక్కడ ఎమ్మెల్యే గారు..?

**- టంగ్.. టంగ్.. టంగ్ మంటు ఫోన్లు మోగుతాయన్న ఎమ్మెల్యే ఎక్కడ..?**
**- రైతు రుణమాఫీ ఎక్కడ ఎమ్మెల్యే..?**
**- రైతురుణమాఫి కోసం కొకపేట భూములు అమ్మితే.. మరి తెలంగాణలో ఉన్న మిగిత పథకాలకు ఎం అమ్మాలి..?**
**- రూ.5ల భోజనం, 9సంవత్సరాల నుంచి, పేదల ఆకలి కనిపించలేదా..??**
**- నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ఓడిపోతానేమో భయం ఏర్పడ్డది..?**
**- వంగ లక్ష్మణ్ గౌడ్**



**నాగర్ కర్నూల్ (జనస్వరం) :** స్థానిక జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు వట్టెం వద్ద నిర్వహించిన బిఅర్ఎస్ మీటింగ్‌లో స్థానిక ఎమ్మెల్యే, మర్రి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ, రైతు రుణమాఫీ కోసం కేసీఆర్ కోకపేట భూములు అమ్మరాని సోమవారం ఉదయం పదిన్నర, పదకొండు గంటలకు రుణమాఫీ టంగ్ టంగ్ టంగ్ మంటు వస్తుందన్నారు. దీంట్లో భాగంగా వంగ లక్ష్మణ్ గౌడ్ ఇప్పుడు సాయంకాలం అవుతుంది. టంగ్ టంగ్ టంగ్ అనేది ఎక్కడ అంటూ చిటికలతో, దీనికి ఇప్పుడు భాధ్యత మీరా.. లేక మీ ప్రభుత్వమా.? అంటూ ఎద్దేవా చేశారు. అదేవిధంగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కింద ఉన్న కుమ్మెర గ్రామ రైతులకు, అదనంగా ఇస్తానన్న లక్ష రూపాయలు ఎందుకు ప్రకటించట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా నియోజకవర్గ పేద ప్రజలకు ఎంజీఆర్ ట్రస్ట్ ద్వారా రూ.5లకే భోజనం అంటున్నారు. గత 9 సంవత్సరాలుగా అధికారంలో ఉంది మీరే,, ప్రభుత్వం మీదే.. 9సంవత్సరాల నుంచి గుర్తుకు పేద ప్రజలకు ఎన్నికల ముందు మీకు కనిపిస్తుందా అన్నారు. కేసీఆర్ రైతు రుణమాఫీ కోసం కొకపెట భూములు అమ్మితే,, మరి తెలంగాణలో మీరు ప్రవేశ పెట్టిన పథకాలు దళిత బంధు, రైతు బంధు, బిసి బంధు (కొన్ని కులాలకే), షాదీ ముబరక్, కళ్యాణ లక్ష్మి, కొత్తగా గృహ లక్ష్మి, కంటి వెలుగు మరి పథకాల కోసం ఏమేం అమ్ముతారు. లేక తెలంగాణను తాకట్టు పెట్టే ప్రయత్నంలో ఉన్నారా..?? అని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మిగులు బడ్జెట్‌తో ఇచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని కొన్ని లక్షల కోట్ల అప్పులో ముంచెత్తిన ఘనత కేవలం బిఆర్ఎస్ కు మాత్రమే చెందిందన్నారు. తెలంగాణలో దోచుకొని తిన్నారు. ఇప్పుడు భారత దేశంలో ఉన్నది దోచుకు తినడానికి బయల్దేరారు. మీ ఆటలు ఇక సాగవు. నాగర్ కర్నూల్ నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు.. ఎన్నికల కోసం మీరు చేసే ప్రయత్నాలు అన్ని తిప్పి కొట్టి,, ప్రజలు నికు తగిన బుద్ధి చెప్తారు. ఈ కార్యక్రమంలో గొపాస్ కుర్మన్న, విజయ్ గౌడ్, మహేష్ గౌడ్, సూర్య, వంశీ రెడ్డి, అరిఫ్, నాగరాజు, పూస శివ, రాజు నాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ జండా దిమ్మ అక్రమంగా తొలగింపు



**విజయవాడ (జనస్వరం) :** రెండు రోజులు క్రితమే ఈ కుట్రను పసిగట్టి విజయవాడ నగర డీసీపీ విశాల్ గున్నికి, ఏసీపీ హనుమంతరావుకు లిఖిత పూర్వకంగా జెండా దిమ్మకు తగు భద్రత కల్పించాలని కోరిన అక్రమంగా, కావాలని స్థానిక ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు, కార్పొరేటర్ అప్పాజీల కుట్ర వలన జనసేన పార్టీ జెండా దిమ్మను తొలగించారు. రక్షణ కల్పించమంటే తొలగించేందుకు సహకరిస్తారా? నగరంలో ఒక్క అక్రమ నిర్మాణాన్ని కూడా తొలగించలేని విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ రాయల్ హొటల్ సెంటర్ మూల మీద ఉన్న జెండా దిమ్మ అక్రమ నిర్మాణమా? విఎంసి అధికారులకి అవినీతి ముడుపులు ముట్ట గడితే వందల వేల గజాల్లో అక్రమ నిర్మాణాలు చేసుకోవచ్చా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనాడు దిన పత్రికలో ఐదంతస్తుల బిల్డింగ్‌కు అడ్రస్ తెలియదని సమాధానం ఇస్తే జనసేన పార్టీ తరపున 40 డివిజన్లో మా స్థానిక నాయకులు ఎం. హనుమాన్ ఆ ఇంటి అడ్రస్ చూపించారు అయినా చర్యలు తీసుకోలేని చేతకాని విఎంసి కమిషనర్, అధికారులు జనసేన జెండా దిమ్మెను తొలగిస్తారా? అని ప్రశ్నించారు. దీనిపై జనసేన పార్టీ తరపున స్పందన బలంగా ఉంటుందని హెచ్చరించారు. విషయం తెలుసుకొని రాయల్ హొటల్ సెంటర్ వద్ద జనసేన జెండా దిమ్మ అక్రమంగా తొలగించిన ప్రాంతాన్ని పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జ్ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ పరిశీలించారు.

## పుట్టని రోజున పుట్టినరోజు వేడుకలా..?



**విజయవాడ, (జనస్వరం) :** స్థానిక ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు పుట్టిన రోజు ఆగస్టు 15న కాదు ఆగస్టు 9న అని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పార్టీ నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి పోతిన మహేష్ ద్వజమెత్తారు. పుట్టని రోజున పుట్టినరోజు జరుపుకుంటున్న ఎమ్మెల్యే వెల్లంపల్లి వ్యవహారం చూస్తుంటే బ్రహ్మానందం దీపావళి పండగను వినాయక చవితి రోజున చేసుకున్న పెళ్లి చేసుకుందాం సినిమా సీను గుర్తొస్తుందన్నారు. హిందూ హైస్కూల్లో మీరు చదివిన టెన్త్ క్లాస్ సర్టిఫికెట్ను బయటపెట్టి మీ నిజా యితీ నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. మీరు 2014, 2019 ఎన్నికల అఫిడవిట్‌లో టెన్త్ క్లాస్ అని డిక్లరేషన్ ఇచ్చారు. ఆ ఆధారంతోనే ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. భారత దేశ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగాలు చేసిన వారినీ ఘోరం గా అవమానిస్తున్న వెల్లంపల్లి శ్రీనివాసరావును పశ్చిమ ప్రజల క్షమించరని అన్నారు.

## వైసీపీ ప్రవర్తనపై తీవ్రంగా ఖండించిన జనసేన నాయకులు వబ్బిన జనార్ధన శ్రీకాంత్



**పెందుర్తి (జనస్వరం) :** స్థానిక నాయకులు వబ్బిన జనార్దన శ్రీకాంత్ మాట్లా డుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వాలంటరీ వెంకటేష్ చేతిలో మన్నించిన కీ.శే వరలక్ష్మీ కుటుంబాన్ని పరామర్శించి బోరశ ఇచ్చిన తర్వాత వారి కుటుంబంపై స్థానిక వైసీపీ నాయకుల ప్రవర్తన తీవ్రంగా ఖండిస్తూ, మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే పవన్ కళ్యాణ్ చెప్పినట్లు నియోజకవర్గంలో ఉన్న వాలంటీర్లు అందరు పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్లని చూపించాలని, మీరు ఎటువంటి వెరిఫికేషన్ చేయకుండా వాలంటీర్లుగా ఉద్యో గాలు ఇవ్వడం వల్ల వరలక్ష్మి చనిపోవడానికి పరోక్షంగా బాధ్యులు అయ్యారని, ఇప్పటివరకు స్థానిక కార్పొరేటర్ గాని స్థానిక ఎమ్మెల్యే ఆ కుటుంబాన్ని పరా మర్శించకుండా కార్యకర్తలతో సొంత ఛానల్‌లో వెంకటేష్ అనే వ్యక్తి ఆ క్లస్టర్ తాలూకా వాలం టరీ కాదు అని, వేరే క్లస్టర్ కు సంబంధించిన వ్యక్తిని చెప్పడం చాలా దారుణ మని, పోలీస్ స్టేషన్ లో క్రైమ్ రికార్డులు ఉన్న వ్యక్తికి మీరు ఒక వాలంటరీ ఉద్యోగం ఇవ్వడం ఆ వ్యక్తి సమాజంలో తిరగడం వల్ల వరలక్ష్మిని ఆ కుటుంబం కోల్పోవడం జరిగిందని, మీకు దమ్ము ధైర్యం చిత్తసిద్ధి ఉంటే పవన్ కళ్యాణ్ లేవనెత్తిన విషయాలపై ఆత్మ విమర్శ చేసుకోవాలని, ప్రజలు కూడా చైతన్యవంతులై ఎవరైనా మీకు సంఘ విద్రోహులుగా కనిపిస్తే కళ్యాణ్ చెప్పినట్లు స్థానిక పోలీస్ స్టేషన్లో గాని, పార్టీ నాయకులు గాని మీ గ్రామంలో ఉన్న పెద్దలకి తెలియజేయాలని కోరారు.

## ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని హితువు

**కాకినాడ (జనస్వరం) :** కరప మండలంలో పంచాయతీ ఉప ఎన్నికలకు గొడ్డటిపాలెం 6వ వార్డు నుండి చోడబత్తుల మణికంత, నడకుదురు గ్రామం నుండి 7వ వార్డులో గుల్లిపల్లి మాధవ శ్రీను జనసేన పార్టీ నుండి ఏకగ్రీవంగా కైవసం చేసుకున్నారు. దీనిని బట్టి కాకినాడ రూరల్‌లో పంతం నానాజీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ విజయపథంలో దూసుకుపోతుంది. జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యులు, కాకినాడ రూరల్ ఇన్చార్జి పంతం నానాజీ ఇరువురికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రభుత్వంలో పంచాయతీలో నిధులు లేకపోయినా కానీ ప్రజలు జనసేన పార్టీపై నమ్మకంతో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రజలకు జనసేన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని పంతం నానాజీ తెలిపారు.



# నారీస్వరం

## ఆంధ్రా ఆర్థిక సంక్షోభం

పోలవరం ప్రాజెక్టు - ఆర్థిక సంక్షోభం
ఉద్యోగ కల్పన - ఆర్థిక సంక్షోభం
ఉద్యోగ భద్రత - ఆర్థిక సంక్షోభం
రోడ్లు వేయడం - ఆర్థిక సంక్షోభం

ఇలా రాష్ట్రంలోని ఏ సమస్య కోసం అడిగినా, ప్రభుత్వం చేయాల్సిన అభివృద్ధి గురించి అడిగినా ప్రభుత్వ మంత్రులు, వైసిపి ఎమ్మెల్యేలు చెబుతున్న ఒకే ఒక మాట ఆర్థిక సంక్షోభం...

ఉట్టికి ఎగరలేనమ్మ... స్వర్గానికి ఎగిరిందంట" అలా ఉంది ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు... ఓవైపు రాష్ట్రం ఆర్థిక సంక్షోభం కారణంగా కష్టాల్లో ఉందంటూ మీడియా ముందు మంత్రులు ఆర్థిక మంత్రి సీఎంతో సహా ఎప్పటికప్పుడు ఆర్థిక పరిస్థితిని ప్రస్తావిస్తున్న తరుణంలో ఇటీవల రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టులు ఫిషింగ్ హార్బర్లపై జరిగిన సమీక్షలో భాగంగా సీఎం జగన్ రెడ్డి జిల్లాకు ఎయిర్పోర్ట్ నిర్మించాలని సూచనప్రాయంగా చెప్పడమే తరువాయి క్యాబినెట్ మీటింగ్‌లోనూ ఈ నిర్ణయాన్ని ఆమోదించారు. రోడ్లు వేయడానికి బాగోని ఏపీ ఆర్థిక పరిస్థితి జిల్లాకు ఎయిర్పోర్ట్ నిర్మించడానికి బాగుందా !?? అంధకారంగా ఉన్నా ఏపీ ఆర్థిక పరిస్థితి గురించి తెలిసి కూడా జిల్లాకి ఒక ఎయిర్ పోర్ట్ ను ఎలా నిర్వహిస్తారు అనేది ఎవరికి ఊహకందని అంశంగా మారింది. అసలు రిపోర్టు వల్ల పేద, మధ్యతరగతికి చెందిన ప్రజలకు ప్రయోజనం ఏంటి అనే ప్రశ్న సర్వత్ర ఉత్పన్నమౌతుంది. అడుగుకో గుంత గజానికో గొయ్యిలా ఉన్న ఏపీలో రోడ్డు వ్యవస్థ. కేంద్ర ప్రభు త్వం అన్ని రాష్ట్రాలతో పాటు ఏపీ కు వివిధ రూపాల్లో అందిస్తున్నామని రాష్ట్ర విభజన తర్వాత 2014- 15 ఆర్థిక సంవత్సరం నుంచి 2021- 22 వరకు గత ఎనిమిదేళ్లలో ఏపీ కు పన్నుల వాటా కింద మొత్తం రూ.4,40985 కోట్ల ఆర్థిక వనరులు అందించామని, రెవెన్యూ లోటు పెరగడానికి అమ్మఒడి ఉచిత విద్యుత్ లాంటి పథ కాలు కారణం అని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటిం చడంతో ఏపీ ప్రభుత్వం సంక్షేమం పేరు చెప్పి చేస్తున్న దుబారా ఖర్చుల విషయం స్పష్టంగా తెలుస్తుంది. రాష్ట్రానికి జీవనాడి అయినా పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి గాని, రైతుల దగ్గర కొన్న ధాన్యానికి చెరుకు ప్రభుత్వం ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వడం విషయంలోనూ, కరోనాతో చనిపోయిన వారి కుటుంబాలకు కూడా పరిహారం చెల్లిం చలేని స్థితిలో ఉండి కూడా ప్రభుత్వం సామాన్యుడి అవసరాలు తీర్చ లేని ప్రభుత్వం జిల్లాకు ఎయిర్ పోర్ట్ అంటూ కాకమ్మ కబుర్లు చెబు తూ రాష్ట్రంలోని ప్రధాన సమస్యలను పక్కదారి పట్టేస్తుంది. సంపద సృష్టించడం చేతకాక ఓటీఎస్ పేరుతో పేద ప్రజల దగ్గర అ బలవం తపు వసూలు చేస్తూ డబ్బులు దండుకుంటున్నారు.

ఆఖరికి చెత్త మీద, డ్రైనేజీ మీద కూడా పన్నులు వేసి నడ్డి విరుస్తున్నారు. అలాం టిది జిల్లాకు ఎయిర్ పోర్ట్ అనేది సామాన్యుడికి ఉపయోగపడేనా అని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకుంటే మంచిది. జీతా లకు డబ్బులు లేవు, రోడ్ల మరమ్మతులకు నిధులు లేవు అని చెప్పి ఉన్న సిబ్బందికి జీతాలు ఇవ్వ లేని పరిస్థితి మన ప్రభుత్వానిది. జిల్లా కో ఎయిర్పోర్ట్ సాధ్యమేనా..? తాజాగా జిల్లా వికేంద్రీకరణ అంటూ 13 జిల్లాలను 26 జిల్లాలుగా మార్చేందుకు నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఇప్పుడు 13 జిల్లాల్లో ఎయిర్ పోర్ట్ లో పెడతారా ? లేక 26 జిల్లాలో ఎయిర్పోర్టు కడతారా..? అంటూ సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు.

సామాన్యుడు నిత్యం తిరిగే రోడ్డులలో ఉన్న గోతులు బాగు చేయకుండా ఎయిర్ పోర్ట్ లో కడతాము అంటూ రియల్ ఎస్టేట్ కోసం వైసీపీ ప్రభుత్వం సామాన్యుని మోసం చేస్తుంది అని రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది...

అసలు జిల్లాల పునర్విభజన జరగా లంటే ఆయా జిల్లాలలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్‌కి ఒక్కొక్క జిల్లాకి? 400కోట్లు అంటే 26 జిల్లాలకి కలిపి? 10600 కోట్లు ఖర్చవుతుంది. 13 జిల్లాల పరిపాలన వ్యవస్థ సిబ్బ ంది ఇప్పుడు సుమారుగా రెట్టింపు అవ్వాలి కదా!

**ఒక్కో జిల్లాకు ఒక్కో ఐఏఎస్**

ఇంతకు 13 అనుకుంటే ఇప్పుడు 26 ఇలా చాలా విభాగాలు రెట్టింపు అవ్వాలి జీతాలు ఇవ్వగలరా! అనే ప్రశ్న సర్వత్ర ఉత్పన్నమవుతుంది.

**- టీం నారీస్వరం**

# దెయ్యమై పీడిస్తున్న జగన్

(మొదటిపేజీ తరువాయి)

కంపెనీలకే ఐరన్ ఓర్ గనులు కేటాయిస్తుంటే, లక్షలాది మందికి దారి చూపే విశాఖ ఉక్కుకు సొంత గనులు ఎందుకు కేటాయించరో మన ఎంపీలు ఒక్కసారి కూడా అడగలేదు. అసమర్థులు, అవినీతి పరులు చట్టసభల్లోకి వెళితే పరిస్థితి ఇలాగే ఉంటుంది. గతంలో నేను డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ప్రైవేటీకరణ అంశం వచ్చినపుడు మాట్లాడితే కేంద్రం పెద్దలు నేను చెప్పింది విన్నారు. దానిని కాపాడు కోగలిగాం. ఇప్పుడు కూడా నిజాయతీగా పనిచేసే నాయకులను ఎన్నుకొని విశాఖ స్టీల్ ప్లాంటును కాపాడుకుందాం. ఈ సారి నోట్లకు ఓట్లు వేయొద్దు... మీ భవిష్యత్తు కోసం బలంగా నిలబడేవారి పక్షాన నిలబడండి.

**వైఎస్సార్ విగ్రహం చూస్తే.. తుపాకీ గుళ్ళకు బలైన మత్స్యకారుడు గుర్తొస్తాడు.**

ఓ మత్స్యకారుడ్ని బలి తీసుకొని నిర్మించిన గంగవరం పోర్టులో ఇప్పటి వరకు మత్స్యకారులకు న్యాయం జరిగింది లేదు. గంగవరం పోర్టుకి నిరసనగా మత్స్యకారుల పోరాటాన్ని అణచింది జగన్ తండ్రి వైఎస్సార్. ఆయన విగ్రహం చూస్తే గంగవరం పోర్టుపై నిరసన తెలుపుతూ తుపాకీ గుళ్ళకు బలైన మత్స్యకారుడు గుర్తొస్తాడు. పోర్టులో ప్రభుత్వ వాటాగా ఉన్న 10 శాతం వాటాను ఈ ముఖ్యమంత్రి అమ్మేశాడు. పోర్టులో వాటా అమ్మకానికి ఉన్న ఆత్రుత 40 రోజులుగా పోర్టు ఉద్యోగులు కనీస వేతనాల కోసం. చేస్తున్న నిరసన మీద లేదు. రెండు మత్స్యకార గ్రామాలను నేలమట్టం చేసి పోర్టు నిర్మించినా, అక్కడ మత్స్యకారులకు ఇప్పటికీ కనీస వేతనం దక్కని దుస్థితి ఉంది. మత్స్యకారులకు బతుకు లేకుండా చేసి.. ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ పేరుతో అరకొర జీతాలు చెల్లిస్తున్నారు. విశాఖలో కీలకమైన గంగవరం పోర్టులో మత్స్యకారుల సమస్య తీర్చవు కానీ.. విశాఖను రాజధాని చేస్తావు అంటావు. రూ.796 కోట్ల లాభాల్లో ఉన్న గంగవరం పోర్టులో కార్మికులను, ఉద్యోగులకు న్యాయం జరగాలి. ప్రజలను కనీసం పట్టించుకోని, పలకరించని జగన్ కోసం రాష్ట్ర ప్రజలు 5 సంవత్సరాల విలువైన కాలం వృథా చేశారు. అర్ధదశాబ్ధ విలువైన కాలంలో వెనక్కు వెళ్లిపోయాం. మత్స్యకారుల న్యాయమైన హక్కుల కోసం జనసేన అండగా నిలుస్తుంది.

**జగన్‌కు దోపిడీ తప్ప ఏం పట్టవు**

జగన్ అనే వ్యక్తికి దోచుకోవడం దాచుకోవడం తప్ప ఏం పట్టదు. ఆంధ్రప్రదేశ్ డవలప్ మెంటు కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి మరీ అప్పులు ఇష్టానుసారం అప్పులు చేస్తున్నాడు. రూ.25 వేల కోట్ల అప్పులు తెచ్చాడు. రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా ప్రభుత్వ భూముల దోపిడీ భారీగా జరుగుతోంది. ఎయిడెడ్ పాఠశాలల ఆస్తులను దోచుకోవడానికి పన్నాగం పన్నారు. ఉత్తరాంధ్రకు సిరులు నింపే సుజల స్రవంతి ప్రాజెక్టుకు నిధులు కేటాయింపు లేదు. వైసీపీ ప్రభుత్వ వచ్చాక రూపాయి పెట్టుబడి లేదు. విశాఖ నీటి అవసరాలు తీర్చలేదు. విశాఖలో దసపల్లా, సిరిపురం, రుషికొండ లాంటి విలువైన భూములను కళ్లెదుటే దోచేస్తున్నారు. ఉత్తరాంధ్రలోని విలువైన భూముల మీద వైసీపీ కన్ను పడింది. మొదటిగా విశాఖను దోచుకొని తర్వాత మిగిలిన ప్రాంతాలను దోచేస్తారు. ఉత్తరాంధ్రలో కీలకమైన బీసీ కులాలను తెలంగాణలో బీసీ జాబితా నుంచి తొలగిస్తే, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో కనీసం మాట్లాడలేకపోయిన జగన్ ఉత్తరాంధ్ర మీద చూపిస్తున్న కపట ప్రేమను ప్రజలు అర్ధం చేసుకోండి. తెలంగాణలోని జగన్‌కు ఉన్న రూ.300 కోట్ల సొంత ఆస్తుల రక్షించుకోవడం కోసం, రెండు రాష్ట్రాల మధ్య మిగిలిపోయిన రూ.లక్ష కోట్ల ఆస్తుల పంపకాన్ని కనీసం అడగని వ్యక్తి జగన్. నేను ఏమైనా మాట్లాడితే నా మీద నోరు వేసుకొని పడిపోవడం వైసీపీ నేతలకు తెలుసు. నన్ను, నా వ్యక్తిగత జీవితాన్ని, నా తల్లిని, పిల్లలను తిట్టించినా నేనేమీ భయపడి పారిపోయేవాడిని కాదు. ప్రజా సమస్యలను ఎత్తి చూపడంలో, ప్రజాక్షేత్రంలో మీ అసలు రంగు బయటపెట్టడంలో నేను మొండివాడిని. దీనికి అసలు తలవంచేవాడిని కాదు.

**విశాఖను నా రెండో ఇంటిగా చేసుకుంటాను**

విశాఖపట్నం వేదికగా వైసీపీ చేస్తున్న అక్రమాలు చూస్తుంటే భయంగా ఉంది. నేను ఇప్పటికీ రాష్ట్రంలోనే ఉండాలని, ప్రజల్లోనే గడపాలనే ఆలోచనతో మంగళగిరినే నివాస ప్రాంతంగా చేసుకున్నాను. ఇక్కడి ప్రజలకు అండగా నిలిచేందుకు, ప్రజలతో ఉండి నిరంతరం విశాఖ అక్రమాలపై చైతన్యం నింపేందుకు విశాఖను నా రెండో ఇంటిగా చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నాను. సిరిపురం జంక్షన్లో సాంఘిక సంక్షేమ వసతిగృహం తాలుకా భూములపై వైసీపీ కన్ను పడితే దాన్ని బలంగా జనసేన పార్టీ నాయకులు అడ్డుకున్నారు. టీడీఆర్ బాండ్ల పంపిణీలోనూ అంతులేని అవినీతి జరుగుతోంది. పెద్ద జాలరి పేటలో రూ.2 వేల కోట్ల టీడీఆర్. బాండ్ల అవినీతి లొసుగులు జరుగుతున్నాయి. దీనిపైనా స్పందించాలి.

**పోలీసులకు పంగనామాలు పెట్టిన జగన్**

పోలీసులకు సొంత ఆలోచనకు అవకాశం ఉండదు. పాలకులు చెప్పిన దాన్ని వారు పాటించాలి. పై నుంచి వచ్చే ఆదేశాలను అమలు చేయాలి. అందుకే పోలీసులపై జనసేన ఎప్పుడూ సానుకూలంగానే ఉంటుంది. అలాంటి పోలీసులకు సైతం జగన్ పంగనామాలు పెట్టాడు.. పోలీసులకు సరైన టీఏ, డీఏలు ఇవ్వడం. లేదు. సరెంటర్ లీవుల సొమ్ము సకాలంలో చెల్లించడం లేదు. ఇటీవల యాంటీ నక్సల్ అలవెన్సు, సైకిల్ అలవెన్సులను తీసేశారు. ప్రభుత్వం తీస్తామన్న 6100 కానిస్టేబుల్ పోస్టుల్లో హెూంగార్డులకు 1082 పోస్టులు రిజర్వేషన్ ప్రకారం ఇవ్వాల్సి ఉంటే, కటాఫ్ మార్కులు, ఇతర కారణాలతో వారికి కేవలం 342 పోస్టుల మాత్రమే ఇచ్చారు. హెూంగార్డులకు తీరని అన్యాయం చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా విఫలం అయ్యాయి. వైసీపీ అధికారంలోకి వచ్చాకా దాదాపు 30వేల మంది మహిళలు అదృశ్యమైపోయారని నేను ఏలూరులో మాట్లాడితే నా మీద వైసీపీ నాయకులు విరుచుకుపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా నేను చెప్పింది నిజమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి చెప్పారు. ప్రజల ప్రైవేటు డేటాను ఎలా సేకరిస్తారని 2019 ముందు ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ అప్పటి ప్రభుత్వంపై విరుచుకుపడ్డాడు. ఇప్పుడు నేను అడుగుతున్నది అదే కదా..? వాలంటీర్ వ్యవస్థపై మిగతా అన్ని నేను మొదటి నుంచి అడుగుతున్నది మూడే మూడు ప్రశ్నలు. వాలంటీర్ల వ్యవస్థకు బాస్ ఎవరు? వాలంటీర్లు సేకరిస్తున్న డేటా ఎక్కడికి వెళ్తుంది? వారికి జీతాలు ఏ అకౌంట్స్ నుంచి ఇస్తున్నారు? వీటికి సమాధానం చెప్పమంటే.. తప్ప వీటికి విషయాలపై వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారు.

**ఎన్ని వేలకోట్లు ఉన్నా నిజాయతీపరుల ముందు మోకరిల్లాల్సిందే**

తెలంగాణకు హైదరాబాద్, తమిళనాడుకు చెన్నై, కర్ణాటక రాష్ట్రానికి బెంగళూరులో ఐ.టి. రంగం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందింది. రాష్ట్రం విడిపోయి ఇన్నేళ్లు అయినా మన రాష్ట్రంలో ఐ.టి రంగాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేకపోయారు? ఐ.టి. పరిశ్రమలు స్థాపించి యువతకు ఎందుకు ఉద్యోగాలు కల్పించలేకపోయారు? మన యువత ఇప్పటికీ పక్క రాష్ట్రాలకు వలసలు పోయి జాబ్ చేయాల్సిన ఖర్మ ఎందుకొచ్చింది? వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి. విశాఖను ఐ.టి. హబ్ మారుస్తాం. మూడేళ్లలో అద్భుతంగా తీర్చిదిద్ది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. విశాఖకు మెట్రో కలగా మిగిలిపోయింది. రైల్వే జోన్ అనౌన్స్ చేశారు తప్ప పనులు అనుకున్నంత వేగంగా జరగడం లేదు. విశాఖ పారిశ్రామిక కాలుష్యం గురించి ఈ ముఖ్యమంత్రి ఏ రోజైనా మాట్లాడాడా? ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి తనపై, తన కుటుంబ సభ్యులపై ఉన్న కేసుల గురించి మాట్లాడతాడు. తప్ప రాష్ట్రాభివృద్ధి కోసం ఏనాడు జగన్ మాట్లాడలేదు. జగన్ ముఖ్యమంత్రి కాదు వ్యాపారి. పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు పెట్టడానికి వస్తే నాకేంటి అని అడుగుతాడు. ఈ దేశానికి కావాల్సింది ప్రధాని మోదీ గారు వంటి నిజాయతీపరులు, దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందంటే ఆయన నిజాయతీపరుడు. అలాంటి నిజాయతీపరులకు లక్షల కోట్లు ఉన్న జగన్ సైతం మోకరిల్సాల్సిందే. నిజాయతీకి ఉన్న పవర్ అది. ఒక అసమర్ధుడు, దోపిడీ దారుడు, క్రిమినల్‌ను ఎన్నుకొని పరిశ్రమలు రావాలంటే ఎక్కడ నుంచి వస్తాయి..?

**కొండల మీద దేవుళ్లు ఉంటారు క్రిమినల్స్ కాదు.**

తుపాన్లు, ప్రకృతి విపత్తుల నుంచి వైజాగ్‌కు రక్షణ కల్పిస్తున్న రుషికొండను నిబంధనలకు విరుద్ధంగా నాశనం చేస్తున్నారని మనం మాట్లాడితే... వైసీపీ నాయకులు దానిపై అడ్డగోలుగా వాదిస్తారు. రుషికొండ ఎదురుగా ఉన్న కొండపై దేవుడు లేడా?అని మాట్లాడతారు. రుషికొండ ప్రజల ఆస్తి. అయినా వైసీపీ నాయకులు తెలుసుకోవాల్సింది కొండల మీద దేవుడు ఉంటాడు. క్రిమినల్ కాదు. మర్డర్లు, దోపిడీలు, మానభంగాలు చేసిన వాళ్లకు మద్దతు పలికేవాడు ఉండటానికి జనసేన వ్యతిరేకం. అలాంటి వారు ప్రకృతి వనరులను దోచేస్తే కచ్చితంగా జనసేన అడ్డుకుంటుంది. మాది రైతు పక్షపాత ప్రభుత్వం అని గొప్పులు చెప్పుకునే వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. ఒక రాయలసీమ కవి 'సేద్యం జూదమైంది... అమ్మ మెడలో పుస్తులు పసుపు కొమ్ములయ్యాయి.. చెల్లి చెవిలో కమ్మలు జొన్న బెండులయ్యాయి.. తమ్ముడు ఇటుక బట్టీలో కాలిన ఇటుకగా మారాడు.. నువ్వు హోటల్‌లో ఎంగిలాకువు అయ్యావు. దేశానికి పట్టెడు అన్నం పెట్టిన మీ తాత బస్టాండులో బిచ్చగాడు అయ్యాడు' అని ఓ కవితలో చెబుతారు. అచ్చుగుద్దినట్లు రాష్ట్రంలో రైతు కుటుంబాల పరిస్థితి అలానే ఉంది. స్టీల్ ప్లాంట్ కోసం పచ్చని భూములు త్యాగాలు చేసిన రైతు కుటుంబాలు ఇప్పుడు దేవాలయాలలో ప్రసాదం తింటూ కడుపు నింపుకుంటున్నారు. రైతు కుటుంబాల పరిస్థితి ఇలా ఉంటే కౌలు రైతుల కుటుంబాల పరిస్థితి ఇంకా దారుణంగా ఉంది. వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్లలో దాదాపు మూడువేల మంది కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. దాన్ని జనసేన పార్టీయే బయటకు తీసుకొచ్చింది. పార్టీ తరపున వేలాది మంది కౌలు రైతు కుటుంబాలకు ఆర్ధిక సాయం అందించాం. వారి కుటుంబంలో ఉన్న పిల్లలకు చదువులకు అయ్యే ఖర్చులు భరిస్తున్నాం. అధికారం లేకపోయినా మేము ఇంత చేస్తుంటే వైసీపీ నాయకులు మాత్రం శవాల మీద పేలాలు ఏరుకుంటున్నారు. దురదృష్టవశాత్తు మరణించిన వ్యక్తికి వచ్చిన నష్టపరిహారంలో కూడా వాటాల కోసం బెదిరిస్తున్నారు. వైసీపీ నాయకులకు ఆస్తులు సంపాదించడంపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదు.

**గ్రామసభలు బలంగా నిర్వహించాలి**

మన రాష్ట్రంలో 13,371 పంచాయతీలు ఉన్నాయి. పంచాయతీలు స్వతంత్రంగా వ్యవహరించాలి. సొంత అవసరాలకోసం ఇతరులపై ఆధారపడకూడదు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని నమ్మి కేంద్రం పంచాయతీలకు నిధులు ఇస్తే ఆ నిధులను జగన్ తన పథకాల కోసం మళ్లించాడు. నగర పాలక సంస్థలు, పంచాయతీలను నిర్వీర్యం చేశాడు. గ్రామ సభలు కచ్చితంగా జరిగితే, అక్కడ తీసుకున్న నిర్ణయాలు అమలు అయితే పరిస్థితి వేరుగా ఉండేది. ఈ రోజు రుషికొండకు గుండు కొట్టేవారు కాదు. జనసేన పార్టీకి అధికారం ఇస్తే పంచాయతీ రాజ్ వ్యవస్థకు జీవం పోస్తాం. గ్రామ సభలను బలోపేతం చేసి స్థానిక వనరులపై సంపూర్ణ అధికారం ఉండేలా చేస్తాం. కేంద్రం నుంచి వచ్చిన నిధులు పూర్తిగా గ్రామ పంచాయతీల అకౌంట్లోనే వేస్తాం.

**పచ్చగా ఉంటే చూడలేని ముఖ్యమంత్రి**

ఆంధ్రయూనివర్సిటీ 600 ఎకరాల్లో విస్తరించి ఉంది. అందులో దాదాపు 70 ఎకరాల మేర అడవి. ఈ అటవి ప్రాంతమే నగరానికి ఊపిరితిత్తులు లాంటివి. ఇలాంటి ప్రాంతంలోని అడవులను, గెడ్డలు, వాగులను నాశనం చేస్తున్నారు. పర్యవరణాన్ని విధ్వంసం చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఎక్కడికి వెళ్లిన అక్కడ చెట్లు నరికేస్తున్నారు. ఆయనపై నుంచి హెలికాప్టర్‌లో వెళ్లినా కిందనున్న చెట్లను నిస్సిగ్గుగా నరికేస్తున్నారు. జనసేన పార్టీ దగ్గర ఉన్న సమాచారం ప్రకారం ఏయూలో దాదాపు వెయ్యి అధ్యాపకుల పోస్టులు ఉన్నాయి. అయితే వీసీ 200 పోస్టులు ఖాళీ అంటున్నారు. రిటైర్డ్ ప్రొఫెసర్లను అనుబంధ ప్రొఫెసర్లుగా, గౌరవ ప్రొఫెసర్లుగా నెలకు రూ.80 వేలు ఇస్తామని కాంట్రాక్టు విధానం మీద తీసుకొచ్చారు. వాళ్ళకు కనీసం రూమ్స్ లేవు. కాంట్రాక్టు బెసిక్ మీద తీసుకొచ్చిన ప్రొఫెసర్లకు నెలలుగా జీతాలు లేవు. ఇదేంటి అని అడిగితే విద్యాశాఖ మిమ్మల్ని ఇంకా గుర్తించలేదని చెప్పాడు వీసీ. తర్వాత వారిని తీసేశారు. శ్రమ దోపిడీ చేస్తున్న వీసీ ఎవరు? అతనో జగన్ మద్దతుదారుడు. ఆంధ్ర యూనివర్సిటీలో జరుగుతున్న అవకతవకలపై యువత ప్రశ్నించాలి. ప్రశ్నించకపోతే మన హక్కులను వీళ్లు హరిస్తారు.

**ఆ భవనాలను భవిష్యత్తులో కూల్చేస్తాం.**

విశాఖ ఎంపీ గతంలో ఓ రౌడీషీటర్. సిరిపురంలో క్రిస్టియన్ మిషనరీస్ కు చెందిన ఆస్తులను కబ్జా చేశాడు. అక్కడ నాలుగు ఫ్లోర్లకు పర్మిషన్ తీసుకొని 26 ఫ్లోర్లకు వ్యాపారం చేస్తున్నాడు. ఈ భూమిపై సుప్రీం కోర్టులో కేసులు ఉన్నాయి. ముఖ్యమంత్రి మా వెనకున్నాడు. 22 మంది ఎంపీలు, 151 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని అహంతో ఇప్పుడు రెచ్చిపోవచ్చు. కానీ దేశంలో కోర్టులు బలంగా పనిచేస్తున్నాయి. అన్యాయంపై కొరడా ఝులిపించే న్యాయమూర్తులు ఉన్నారు. గుర్గావ్ లో టవర్స్ కూల్చేసినట్లు.... భవిష్యత్తులో ఈ రౌడీషీటర్ అక్రమంగా నిర్మిస్తున్న బిల్డింగ్స్‌ను సైతం ప్రభుత్వం మారగానే కూల్చేస్తాం. ప్రజలు ఎవరూ ఈ ఆస్తులను కొనుగోలు చేయొద్దు. ఎవరైనా బిల్డర్ ఆస్తిని డవలప్ చేస్తే 30 శాతం ఓనర్ కు, 70 శాతం బిల్డర్ కు వెళ్లేలా అగ్రిమెంట్ చేసుకుంటారు. ఎంపీ మాత్రం కూర్మన్నపాలెంలో 10 ఎకరాలు భూమిని తీసుకొని 99 శాతం ఈయనకు, 1 శాతం భూ యజమానికి రాశాడు. రౌడీషీటర్ కాబట్టి ఇలా అన్యాయంగా దోచుకుంటున్నాడు. ఈయన ఇలానే దోపిడీలకు పాల్పడితే వచ్చే ప్రభుత్వంలో మళ్లీ రౌడీషీటర్ ఓపెన్ చేయడం ఖాయం.

**హిరణ్యకశిపుడు జగన్ రూపంలో బతికే ఉన్నాడు.**

గాజువాక నుంచి చెబుతున్నాను జగన్ నువ్వు ఎక్కిన గద్దె దిగిపో. ప్రజలు వస్తున్నారు సింహాసనం ఖాళీ చేయ్. జగన్ మీద నాకు ఎలాంటి ద్వేషం లేదు. ఓట్లు చీలకూడదని ఎందుకు మాట్లాడతాను అంటే జగన్ ఒక దుర్మార్గుడు. ప్రకృతి వనరులను దోచుకుంటాడు. అందినకాడికి అక్రమాలు చేస్తూ రాక్షస పాలనను తలపిస్తోన్న జగన్ లో హిరణ్యకశిపుడు, హిరణ్యకుడు వంటి రాక్షసులు బతికే ఉన్నారని అనిపిస్తోంది. నేను ముఖ్యమంత్రిని కావాలి అనుకుంటే అవ్వను. ప్రజల ఆశీర్వాదం కావాలి. నా పని నేను చేసుకుంటూ వెళ్తాను. అది ఉన్నత స్థానం ఇస్తుందా అన్నది కాలమే నిర్ణయిస్తుంది. పదేళ్లు ఏ పదవీ ఆశించకుండా ప్రజల కోసమే పనిచేశాను. ఇప్పుడు ముఖ్యమంత్రి అవ్వడానికి సంసిద్ధంగా ఉన్నాను. వచ్చే ఎన్నికల్లో జనసేన ప్రభుత్వమైనా, సంకీర్ణ ప్రభుత్వమైనా కచ్చితంగా రావాలి. జగన్ లేని పాలన చూడాలి. ఎవడూ వందేళ్ల బతికేది. దానికోసం ఎందుకు ఇన్ని వందల కోట్లు. దోచుకుంటున్నారు. ఐపీఎస్ స్థాయి వ్యక్తుల ఆస్తులను సైతం దోచుకుంటున్నారు. ఇక సామాన్యుడి పరిస్థితి ఏంటి? 'రాజ్యాంగం కల్పించిన హక్కులను రక్షించుకోవాలంటే, జగన్ వంటి వ్యక్తులను ఇంటికి పంపాల్సిన అవసరం ఎంతైనా ఉంది" అన్నారు.



# గుంతలను పూడ్చండి సారూ..!



జనసేన నాయకులు నిరసన

**గుంతకల్ (జనస్వరం) :** పట్టణంలో అభివృద్ధి పనులు నెపంతో 6 ఆరు నెలలైనా సోఫియా కాలనీ ధర్మవరం గేటు దగ్గర వాటర్ పైప్ లైన్ వర్క్ ని పూర్తి చేయకుండా తీసిన గుంతను పూడ్చకుండా అశ్రద్ధ వహిస్తున్న పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ మరియు వైసిపి ప్రతినిధుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో సోఫియా కాలనీ వాసుల సహకారంతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ మాట్లాడుతూ గుంతకల్ పట్టణంలోని ధర్మవరం గేటు వద్దనున్న సోఫియా కాలనీలో పైప్ లైన్ కోసం 20 అడుగుల గుంతను సుమారు 6 నెలల క్రితం తవ్వారు అందులో ఒక 15 అడుగుల సిమెంట్ పైపు వేశారు. మిగిలిన స్థలంలో పెద్ద బండ రాయి ఉందని పనులు ఆపి వెళ్లారు. అప్పట్లో విషయం తెలుసుకున్న మేము జనసేన పార్టీ ఆధ్వర్యంలో నెల రోజుల క్రితం సమస్యను తక్షణం పరిష్కరించాల్సిందిగా పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆఫీసు ముందు నిరసన వ్యక్తం చేసి సంబంధిత అధికారికి వినతి పత్రం అందించాం, అప్పట్లో కొద్దిగా చలించి కాలి నడకన రాస్తా మాత్రం ఏర్పాటు చేశారు. పనులు మాత్రం గాలికి వదిలేశారు, దీంతో స్థానికులు మరి చాలా ఇబ్బందులకు గురవుతున్నారు, కాలనీలో రాకపోకలు చాలా ఇబ్బందిగా ఉంది. ఆ గుంతలో అనేకసార్లు చిన్నపిల్లలు, వృద్ధులు గుంతలో పడి గాయాల బారిన పడిన సందర్భాలు అనేకం, ముఖ్యంగా రాత్రి వేళల్లో మరింత ప్రమాదకరంగా మారింది. ఏది ఏమైనా పెద్ద ప్రమాదం జరగక ముందే పనులు పూర్తి చేయడం లేక ఆ గుంతను పూడ్చడమో చేయాలని కాలనీవాసులు, జనసేన పార్టీ పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేస్తుండడంతో పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఏఈ రెండు మూడు రోజుల్లో పనులు స్టార్ట్ చేయడం లేదా గుంతను పూడ్చడం ఏదో ఒకటి కచ్చితంగా చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారని, త్వరలో గుంతను పూడ్చని పక్షంలో జనసేన పార్టీ ప్రజల పక్షాన నిరవధిక దీక్షలకు కూర్చుంటుందని పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుంతకల్ పట్టణ అధ్యక్షుడు బండి శేఖర్, జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్, గుంతకల్ చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్ సీనియర్ నాయకులు ఆటో రామకృష్ణ కాపు సంక్షేమ సేన నాయకులు బుర్ర అఖిల్, కసాపురం నందా, మోహన్ రాయల్ జనసైనికులు కసాపురం వంశీ, విజయ్ కుమార్, రామకృష్ణ, కసాపురం రామంజి, అమర్, శ్రీనివాసులు, ఐటీసీ శేఖర్, అనిల్ కుమార్, లారెన్స్, వీరేష్, శివ, సోఫియా కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక హెూదా కోసం యాత్ర చేపట్టిన వికలాంగుడైన ప్రసాద్‌కి ఘన సన్మానం




**అనంతపురం (జనస్వరం) :** రాష్ట్ర విభజన కారణంగా రాష్ట్రం చాలా నష్టపో యింది, ఇస్తానన్న ప్రత్యేక హెూదా ప్రజలకి అభివృద్ధి అవకాశాలు లేక ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విశాఖపట్నం రైల్వే జోన్‌ను సాధించుకోవాలి అంటూ వికలాంగుడైన ప్రసాద్ ఇచ్చాపురం నుండి అనంతపురం వరకు మూడు చక్రాల సైకిల్ యాత్ర చేపట్టి సత్యసాయి జిల్లా పుట్టపర్తికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్, జనసేన మండల అధ్యక్షులు పూల శివప్రసాద్ సత్యసాయి జిల్లా ఎస్పీని కలిసి వినతి పత్రం అం దజేశారు. ప్రసాద్ వికలాంగులైన కూడా రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో తపన పడుతుండడం చూసి జనసేన నాయకులు అంతా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల అధ్యక్షుడు పూల శివప్రసాద్, నల్లమడ మండలం అధ్యక్షుడు బడిసం మహేష్, బుక్కపట్నం మండల అధ్యక్షుడు జయ రాం, ముత్యాల కరుణాకర్, మారుతి, వెంకటేష్ నాయక్, తిరుపతేంద్ర, మేడా పురం, చంద్ర, నవీన్ తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యానికి చనిపోయిన బిడ్డ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోండి



**నెల్లూరు (జనస్వరం) :** అల్లిపురం టిడ్కో హౌసెస్ వద్ద అధికారుల నిర్లక్ష్యంతో కరెంటు మీటర్లు తలపెట్టి చనిపోయిన బిడ్డ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోండి. ఇప్పటికైనా ఒకటి నిర్లక్ష్య వైఖరిని సరిదిద్దుకోండి కోరు నియోజకవర్గంలో రాజుపాలెం గ్రామంలో స్కూలు పక్కన 42 సెంట్లు సీలింగ్ భూమి సీలింగ్ ప్రభుత్వ భూమిని ప్రైవేట్ దారులు సొంతం చేసుకుని అమ్ముకున్నారు. ప్రభుత్వ భూములు కాపాడండి అంటూ కలెక్టర్‌కి జనసేన పార్టీ తరఫున జిల్లా ప్రధాన కార్యదర్శి గురుకుల కిషోర్ చేశారు నగరంలో 52 డివిజన్లో కాపురం వారాధిప సెంటర్లో కాపురం ఉంటున్న వీరుని తీసుకెళ్లి అల్లిపురంలో వేశారు మౌలిక వసతులు లేవు నిర్లక్ష్యం తాండవిస్తుంది. కరెంటు మీటర్లు నేలపై ఉన్నాయి వాన నీరు వస్తే మొత్తం ఇప్పటికే గోడలు వర్తిస్తున్నాయి. అందుబాటులో మీటర్లు ఉండే తకి బిడ్డ మీటర్లు కరెంటు ఓపెన్ కాదు కరెంటు వైర్లు ఓపెన్‌గా ఉన్న దానికి మరణించాడు వారి కుటుంబ సభ్యులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, అదే విధంగా మౌలిక వసతులు కరెంటు గురించి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం కోవూరు నియోజకవర్గం రాజుపాలెం సెంటర్లో హైస్కూల్ ముందుగల సీలింగ్ భూమిగా ప్రకటించిన 42 సెంట్ల భూమిని 1,92,000 13 ఫైనాన్స్ నిధులతో పూడిపించారు. కావున అది పక్కగా ప్రభుత్వ స్థలమే దాన్ని ప్రైవేట్ ధార్లు ఎలా అమ్ముక్కుతింటున్నారు పరిశీలించి వారిపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వ భూములను కాపాడాల్సిందిగా కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు.

## మరణించిన నరేంద్ర కుటుంబానికి అండగా జనసేన

**శ్రీకాళహస్తి (జనస్వరం) :** స్థానిక ఆలయంలో సానిటైజేషన్ లో పని చేసే నరేంద్ర అనే ఉద్యోగి విద్యుత్ షాట్ సర్క్యూట్ కారణంగా చనిపోవడం చాలా బాధాకరమని స్థానిక జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఏరియా ఆసుపత్రికి వెళ్లి మార్చురీ లోని నరేంద్ర మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నరేంద్ర కుటుంబ సభ్యులు ఆలయ అధికారుల నుండి ఎలాంటి హామీ, బరోసా ఇవ్వలేదని చనిపోవడానికి గల కారణాలు సి.సి టీవీ విడియోలు బయట పెట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సబ్యులకు జనసేన పార్టీ పూర్తి అండగా ఉంటుందని, తక్షణమే ఆలయ ఈఓ, చైర్మన్ ఆ కుటుంబానికి నష్ట పరిహారాన్ని 25 లక్షలు అయినా ప్రకటించాలని, వారి కుటుంబంలో ఒకరికి ఆలయంలో పెర్మనెంట్ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే బాధ్యత తీసుకుని కుటుంబాన్ని ఆదుకోవాలని, అలా కాదని కుంటి సాకులతో తప్పించుకోవాలని చూస్తే జనసేన పార్టీ తరఫున అన్ని విధాలా అండగా ఉండి పోరాడుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట గణేష్, వేణు గోపాల్, వెంకట రమణ యాదవ్, గణేష్, చెంచు ముని, వెంకటేష్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఓటరు కార్డుల పరిశీలన గడువుని పెంచండి



**విజయవాడ (జనస్వరం) :** రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ముఖేష్ కుమార్ మీనా ఆదేశాల మేరకు జరుగుతున్న ఓటరు పరిశీలన కార్యక్రమ గడువును పెంచాలని జిల్లా కలెక్టర్ వేణుగోపాల రెడ్డిని జనసేన పార్టీ నగర అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ కోరారు. సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు జనసేన పార్టీ శ్రేణులు ఈ మేరకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ ఓటు పరిశీలన కార్యక్రమంలో నెలకొన్న పలు సాంకేతిక సమస్యల నేపథ్యంలో ఓట్లు పరిశీలన కార్యక్రమం మందకొడిగా సాగుతోందన్నారు. ప్రధానంగా ఓటు పరిశీలనకు చెందిన ఓటరు హెల్ప్ లైన్ యాప్ నెమ్మదిగా స్పందిస్తుందని ఈ నేపథ్యంలో ఓటు పరిశీలన కార్యక్రమ గడువుని పొడిగించాలన్నారు. కొత్తగా ఇచ్చిన ఇంటి నెంబర్లు కూడా కొన్ని ప్రాంతాల్లో బీయల్ఓలకు సైతం అర్థం కావటం లేదని నేరేళ్ళ సురేష్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఓటు పరిశీలన కార్యక్రమం సక్రమంగా సాగుతుందని, ఆన్లైన్ యాప్‌లో ఏర్పడ్డ సాంకేతిక సమస్యతో ప్రారంభంలో కాస్త నెమ్మదిగా సాగిందన్నారు. ఓటు పరిశీలన కార్యక్రమ వివరాలను ప్రతీరోజూ క్షేత్రస్థాయిలో ఈఆర్వోలు, ఏ ఈఆర్వోలు పర్యవేస్తున్నారన్నారు. ఓటు నమోదు ప్రక్రియలో బీయల్వోలకు ఎదురైన అంశాలను క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఓటు పరిశీలన గడువుని పెంచమని రాష్ట్ర ఎన్నికల కమీషనర్‌కి తాము కూడా తెలియచేస్తామని కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, నగర ఉపాధ్యక్షుడు కొందూరి కిషోర్ కుమార్, ప్రధాన కార్యదర్సులు కటకంశెట్టి విజయలక్ష్మి, యడ్ల నాగమల్లేశ్వరరావు, కార్యదర్శి పులిగడ్డ గోపి తదితరులు పాల్గొన్నారు.

## 22వరకు మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వారోత్సవాలు




**విజయనగరం (జనస్వరం) :** మాజీ రాజ్యసభ సభ్యులు, పద్మభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలను విజయనగరం జిల్లా చిరంజీవి యువత, అంజనీపుత్ర చిరంజీవి ప్రజాసేవాసంఘం ఆధ్వర్యంలో ఆగష్టు 16 నుండి ఆగష్టు 22వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు) తెలిపారు. దీనికి సంబంధించి సోమవారం ఉదయం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దనున్న హెూటల్ జి.ఎస్.అర్ హెూటల్లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా చిరంజీవ జన్మదిన వారోత్సవాల కరపత్రాలను చిరంజీవి యువత ప్రతినిధి, ఉత్తరాంధ్ర జనసేన పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ తుమ్మి లక్ష్మీరాజ్ విడుదల చేశారు. అనంతరం మీడియాతో జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు(బాలు) మాట్లాడుతూ మెగాఫ్యామిలీ ఎల్లప్పుడూ సమాజం, అభిమానుల శ్రేయస్సును ఎల్లప్పుడూ కోరుకుంటుందని, అందు కోసం మా ఆరాధ్యదైవం చిరంజీవి, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లటమే లక్ష్యమన్నారు. కార్యక్రమాల్లో ముందుగా ఆగష్టు 16న ఉచిత నేత్ర వైద్య శిబిరం, 17న మొక్కలు నాటే కార్యక్రమం, 18న అన్నదాన కార్య క్రమం, 19న మెగా డాన్స్ పోటీలు, 20న కేన్సర్ పరీక్షలు, 21న ప్రత్యేక పూజలు, ఆగష్టు 22న మెగా రక్తదాన శిబిరాన్ని, కేక్ కటింగ్‌తో చిరంజీవి జన్మదిన వేడుకలతో ముగిస్తామని తెలిపారు. అనంతరం మీడియాతో జనసేన నాయకురాలు తుమ్మి లక్ష్మీరాజ్ మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి స్థాయి శిఖరమని, చిరంజీవి కోసం తక్కువ చేసి మాట్లాడిన పకోడీ గాళ్లుకు ఒకప్పుడు చిరంజీవి బతుకు పెట్టారని, ఇంకోసారి చిరంజీవిపై విమర్శలు చేస్తే గట్టిగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ వారోత్సవ కార్యక్రమాల్లో మెగాఫ్యామిలీ అభిమానులు, ఝాన్సీ వీర మహిళలు, జనసేన నాయకులు, జనసైని కులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. పార్టీ అంజనీ పుత్ర, జిల్లా చిరంజీవి యువత ప్రతినిధులు ముదిలి శ్రీనివాస రావు, బాబు, భార్గవ్, అభి హాజరయ్యారు.

## మంచాల అఖిలకు ఆర్థిక సాయం



**ఆత్మకూరు (జనస్వరం) :** మర్రిపాడు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో శ్రీ రామ మనోహర్ సహాయ సహకారంతో బెడుసుపల్లి గ్రామానికి చెందిన మంచాల అఖిల అనే బాలిక అనారోగ్యంతో బాధపడుతున్న తెలుసుకుని బాలిక కు రూ.5000లు ఆర్థిక సహాయం మర్రిపాడు మండల జనసేనపార్టీ అధ్యక్షురాలు ప్రమీలా ఓరుగంటి చేతుల మీదుగా అందించారు. అనంతరం మండల అధ్యక్షురాలు ప్రమీలా ఓరుగంటి మాట్లాడుతూ వింత వ్యాధితో బాధపడుతున్న ఆ బాలికని దాతలు ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి సహకార సహకారాలు అందించిన శ్రీరామ మనోహర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిన్నా జనసేన, వెంకటేష్, పెంచలయ్య, కృష్ణ కుమార్, వెంకమ్మ, తిరుపతమ్మ, శ్యామ్ స్థానికులు పాల్గొన్నారు.

### మరో స్వాతంత్ర్య పోరాటానికి

## రాష్ట్ర ప్రజలు సిద్ధం కావాలి



**గుంటూరు (జనస్వరం) :** నాటి బ్రిటీష్ పాలకుల కన్నా ఘోరంగా సీఎం జగన్ రెడ్డి నేతృత్వంలో నియంత పాలన సాగుతుందని, రాష్ట్ర శ్రేయస్సు, ముందు తరాల వారి భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో వైసీపీ పాలన నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేసేందుకు మరో స్వాతంత్ర్య పోరాటానికి ప్రజలు సిద్ధమయ్యాలని జనసేన పార్టీ నగర అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 22వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ షర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో శ్రీనివాసరావు తోటలో జాతీయ జెండాని ఆయన ఆవిష్కరించారు. అదే విధంగా నగరంలోని గోరంట్ల, యల్లార్ కాలనీ, కొండలరావు నగర్, పాత గుంటూరు ప్రాంతాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగ ఫలమైన స్వాతంత్ర్య ఫలాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందేలా కృషిచేయాలన్నారు. ఆడ పిల్లలు అర్ధరాత్రి కూడా స్వేచ్ఛగా నడయాడినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అన్న మహాత్మా గాంధీ కన్న కలలు ఇప్పటికీ కల్లలుగానే మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకించి రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను, దాష్టీకాలనూ చూస్తే ఇటువంటి ప్రజా కంఠక పాలన కోసమా మేము ప్రాణాలకు తెగించి పోరాడిందని స్వాతంత్ర్య సంగ్రామ వీరులు బాధపడతారన్నారు. జగన్ రెడ్డి ఆరాచాకలకు అడ్డుకట్ట వేయాలి అంటే జనసేన పార్టీకి ప్రజలు అండగా నిలవాలని కోరారు. తొలుత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, నగర కమిటీ ఉపాదక్ష్యుడు చింతా రాజు, ప్రధాన కార్యదర్శిలు యడ్ల నాగమల్లేశ్వరరావు, సూరిశెట్టి ఉదయ్, బండారు రవీంద్ర, నాగరాజు, డివిజన్ అధ్యక్షులు, రఫీ, కామేష్, వడ్డె సుబ్బారావు, కోలా అంజి, చిరంజీవి, సంజీవ్, బాలకృష్ణ, పుష్ప, తాడివాక రమణ, సుభాని, చంటి, తాడికొండ శ్రీను, బాలాజీ, తేజ, కుమార స్వామి, ఆది నారాయణ, పసుపులేటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసమే జనసేన



**విశాఖపట్నం (జనస్వరం) :** విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో నిర్వహిస్తున్న పవనన్న ప్రజా బాట కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది. ప్రజా సమస్యలను నేరుగా విని వాటి పరిష్కారం కోసం ఆయన చొరవ చూపిస్తున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి నేరుగా ప్రజలను కలిసి జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేసే మంచి పనులను వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన 34 వ వార్డులో పర్యటించారు. వార్డులోని నవ వధువు హారికకు బంగారు తాళి బొట్టు, పట్టు బట్టలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అధికారంలోకి వస్తే ప్రజలకు అంతా మంచి జరుగుతుందని చెప్పారు. పవన్ కళ్యాణ్ నిబద్ధత గల నాయకుడని కొనియా డారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసమే ఆయన ఎప్పు డు ఆలో చిస్తూ ఉంటారని తెలిపారు. ఆయన నేతృ త్వంలో పనిచేయడం చాలా సంతో షంగా ఉందన్నారు. అది ఒక బాధ్యతగా భావించి ప్రజలతో మమేకమ వుతూ ప్రజా సమస్యల సాధనకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నట్లు వెల్లడిం చారు. దక్షి ణ నియోజకవర్గంలో జనసేన పార్టీ మరింత బలోపేతం అవుతుం దని చెప్పా రు. ప్రజలకు మంచి చేసేందుకు తాను ఎప్పుడు ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నీలం రాజు, వాసుపల్లి నరేష్, ప్రసా ద్, గురుమూర్తి, సతీష్, కుమారి, యువ నాయకులు కందుల కేదార్నాథ్, కందుల బద్రీనాథ్, నవ వధువు తల్లిదండ్రులు లక్ష్మి, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్మశానానికి గ్రావెల్ వేయండి సారూ..!



### - స్పందనలో అర్జీ ఇచ్చిన సర్వేపల్లి నాయకులు

**సర్వేపల్లి (జనస్వరం) :** బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గానికి ఎంతో మంది నాయకులై ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా, ఎంపీలుగా ఎదుగుతున్నారే గాని, సర్వేపల్లి నియోజకవర్గంలోని సర్వేపల్లి గ్రామంలో ఎన్నో ఏళ్ల నుంచి సమస్యలు, సమస్యలుగానే ఉన్నాయి. ఒక సమస్య కూడా పూర్తిగా పరిష్కరించిన దాఖలాలు. అదేవిధంగా ఏదైతే సర్వేపల్లి నియోజకవర్గంలోని ఐదు కులాల వినియోగించుకునేటువంటి స్మశానం మంగలి, కుమ్మరి, చాకలి, యాదవ, బలిజ ఐదు కులాల వారు వినియోగించుకునే కొత్తగుంట స్మశాన వాటిక వర్షాకాలంలో వర్షం నీటితో నిండిపోతే శవాన్ని తీసుకెళ్లి పూడ్చుకోవాలంటే ఎంతో ఇబ్బంది మోకాల్లోకి నీళ్ళల్లో వెళ్లి ఎక్కడ గట్టు కనిపిస్తే అక్కడ కూర్చునే పరిస్థితి. ఈ విషయంపై ఎన్నోసార్లు ప్రభుత్వ అధికారులకు తెలియజేశాం. ఎక్కడా కూడా ఎవరు కూడా పూర్తిస్థాయిలో స్పందించిన దాఖలాలు లేవు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందనలో మళ్లీ అర్జీ అందజేశారు. ఈ సమస్య ఒక 15 రోజుల లోపల పరిష్కారానికి ప్రభుత్వం మార్గం చూపకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేసే దానికి జనసేన పార్టీ సిద్ధంగా ఉంది. అదేవిధంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచల మండలంలో కోట్ల రూపాయల గ్రావెల్ మాఫియా దందా కొనసాగుతుంటే స్మశానానికి గ్రామీణ తోలుకోమని ఎన్నోసార్లు అధికారులకు తెలియజేస్తే ఎవరు కూడా పట్టించుకునే స్థితిలో లేరు. కానీ గ్రావెల్ తవ్వకాలకుమాత్రం పర్మిషన్లు వస్తున్నాయి. వాళ్లు మాత్రం కోట్ల రూపాయలు దోచుకునే దానికి మాత్రం అధికారులందరూ కూడా ప్రోత్సహిస్తున్నారే తప్ప మా సమస్యను వినండి అయ్యా ఈ సమస్యను పరిష్కరించండి. ఎక్కడా కూడా పరిష్కరించిన దాక రాలేవు. ఒకవైపు చూస్త రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గోవర్ధన్ రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గం వదిలి చేసినట్టు ఆయన ఏదో పూర్తిగా అభివృద్ధి చేసినట్టుగా డప్పు కొట్టుకుంటున్నాడు. రేపు 2024లో ఆయన ఇంటికి పంపించడం తధ్యం జనసేన పార్టీ విజయకేతనం ఎగరవేస్తామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో అని చెప్పి మీడియా పూర్వకంగా తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు రహీం, శ్రీహరి, వెంకీ, పెంచల నరసయ్య, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్‌సి నోటిఫికేషన్ ఎప్పుడు బొత్స గారు..?

### మత్స పుండరీకం



**పాలకొండ (జనస్వరం) :** వీరఘట్టం మండల కేంద్రంలో జనం కోసం జనసేన – ప్రజల వద్దకు పవన్ కళ్యాణ్ కార్యక్రమంలో క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్ మత్స. పుండరీకం మీడియాతో మాట్లాడుతూ విజయనగరం జిల్లాలో బొత్స సత్యనారాయణ జనసేన పార్టీని ఉద్దేశిస్తూ ఉగాది తర్వాత జనసేన పార్టీ ఉంటే గుండు కొట్టించుకుంటానన్నారు. ఆయన ఉద్దేశ్యం 2024లో వచ్చే ఉగాది తరువాత జనసేన పార్టీ ప్రతిపక్ష పార్టీగా ఉండదు, జనసేన పార్టీ అధికారంలో ఉంటుందని అర్ధమని మత్స పుండరీకం అన్నారు. బొత్సా ఉగాది తరువాత గుండు కొట్టించుకోడానికి సిద్ధంగా ఉండాలని ఆ గుండు కూడా ఋషి కొండలా ఉండాలో రామతీర్థం కొండలా ఉండాలో చెపితే అలా చేయిస్తామని జనసేన నాయకుడు మత్స పుండరీకం అన్నారు. ఇప్పటికే తెలంగాణలో చెల్లి కాంగ్రెస్ షర్మిల (వైఎస్ఆర్‌టీపీ) విలీనంకి సిద్ధంగా ఉన్నారు. మరి అన్న కాంగ్రెస్ (వైసీపీ) ఉగాది తరువాత ఉంటుందో లేదో? అని బొత్స సత్యనారా యణ మాటల్లో అర్థం అని మత్సపుండరీకం తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాలని అభివృద్ధి చేయడం చేతకాదు, ఉత్తరాంధ్ర జిల్లాలో రహదారులు లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి, వాటికి రహదారులు వేయించండి బొత్స. విజయనగరం జిల్లా రామ తీర్థంలో రాముల వారి తల తీసిన వారిని ఇంతవరకు పట్టుకోలేదు కాని మీడియా తో మాటాడుతారు. జామి అనిల్, పోరెడ్డి ప్రశాంత్‌లు మాట్లాడుతూ మీ నియోజకవర్గ పరిధిలోని గరవిడి మండలంలో పరిశ్రమలు తరలిపోతున్నాయి వాటికోసం ఆలోచించి ఉద్యోగులకు భరోసా ఇవ్వండి బోత్స సత్యనారాయణ. మీ మాయ మాటలు నమ్మి ఎంతో మంది నిరుద్యోగులు డి.యస్.సి కోసం ఎదురుచూస్తున్నారు. మీరు నిజంగా విద్య శాఖ మంత్రి ఐతే డీ.ఎస్.సి (ఉపాధ్యాయు ఉద్యోగ) నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దండేల చందు, కర్ణేన సాయి పవన్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయడం మనందరి సామాజిక బాధ్యత



**గుంతకల్ (జనస్వరం) :** మెగా సేవాసుసంపన్నుడు "పద్మభూషణ్" మెగాస్టార్ డాక్టర్ "కొణిదెల చిరంజీవి" జన్మదిన వారోత్సవాలలో భాగంగా గుంతకల్ చిరంజీవి యువత ఆధ్వర్యంలో పాండు కుమార్, పవర్ శేఖర్ అధ్యక్షతన గోపి బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో "మెగా రక్తదాన శిబిరం" జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ, రెడ్ డ్రాప్ రెహమాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ మాట్లాడుతూ రక్తదానం చేయడాన్ని ఒక మహా యజ్ఞంగా భావించి రక్తదానం చేయడంలో ఎందరినో చైతన్యవంతుల్ని చేసిన స్ఫూర్తి ప్రదాత చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా మెగా అభిమానులు ఏర్పా టు చేసిన రక్తదాన శిబిరంలో యువకులు ఎంతో ఉత్సాహంతో 70 మందికి పైగా రక్తదానం చేసి నవజీవన స్ఫూర్తి దాతలుగా నిలవడం ఎంతో గర్వకారణమని రక్తదాతల సేవ స్ఫూర్తిని కొనియాడారు. రక్తం ఉత్పత్తి చేసే వస్తువు కాదని, మానవ శరీరంలో సహజంగా తయారవుతుందని, అందుకే రక్తాన్ని రక్తదానం వల్లనే మరొకరికి అందివ్వగలమని, రక్త దానం చేయడం కొద్ది నిమిషాల పని, ఇది మరొకరికి జీవితాన్ని ప్రసాదిస్తుంది. కాబట్టి రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా చేసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కురుబ పురుషోత్తం కాపు సంక్షేమ సేన నాయకులు బుర్ర అఖిల్ రాయల్, కసాపురం వంశీ సీనియర్ నాయకులు పామయ్య, ఆటో రామకృష్ణ, అమర్, అనిల్ కుమార్, సూర్యనారా యణ, చికెన్ మధు, మహేష్, ఐఓసీ శేఖర్, శ్రీనివాసులు, రామకృష్ణ, బర్మశాల శీను, మనోజ్, చంద్ర, వెంకటేష్, శివ, బాబు, మెకానిక్ బాలు, బద్రి, యశ్వ ంత్, అరవింద్, అల్లు రవి, అల్లు సాయి, శివ కుమార్ హరీష్ మెగా అభిమా నులు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాబు కుటుంబానికి మూడువేలు ఆర్థిక సహాయం

**గంగాధర నెల్లూరు (జనస్వరం) :** కార్వేటి నగర్ మండల కేంద్రం పార్టీ కార్యాలయం వద్ద జనసేన బిజెపి సంయుక్తంగా జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి యుగంధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరుపుకునే పంద్రాగస్టు జనసేనకు ప్రజాసేవ నేర్పిందని, సమాజం పట్ల నాకు కూడా బాధ్యత ఉందనే బాధ్యతను తెలియజేసిందని, అందుకే రాష్ట్రంలో జనసేన, కేంద్రంలో బిజెపి నిస్వార్థ సేవ చేస్తోందనీ కొనియాడారు. దేశం కోసం అసువులు బాసిన మహనీయుల అడుగుజాడల్లో ఈ రెండు పార్టీలు ప్రయాణం చేస్తుందనీ కీర్తించారు. కోట చెరువు గ్రామంలో కొద్ది రోజుల కిందట అనారోగ్యంతో మంచాన పడి ఉన్న బాబు కుటుంబాన్ని పరామర్శించి మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం



జనసేన పార్టీ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కుటుంబంలో బైపీసీ చదువుతున్న అమ్మాయికి పార్టీ ఆధ్వర్యంలో అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్వేటి నగరం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సరస్వతి శిశు మందిర్ లో ఏర్పాటుచేసిన పతాకావిష్కరణకు హాజరయ్యారు. నియోజకవర్గ ప్రజలకు ఈ విధమైన సేవ చేయడం తన పూర్వజన్మ సుకృత ఫలమని, పవన్ కళ్యాణ్ లాంటి గొప్ప వ్యక్తిని, నిరాడంబరత, నిస్వార్థ సేవా తత్పరత, ఆశ్చర్యమైన ఆలోచన శక్తి కలిగి ఉన్న, మహనీయుల అడుగుజాడల్లో నడుస్తున్న వ్యక్తిని ముఖ్యమంత్రిగా చేసుకోవలసిన ఆవశ్యకత ఉందని, ఒక్క అవకాశం పవన్‌కళ్యాణ్‌కు ఇవ్వాలని నియోజకవర్గ ప్రజలను విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గం ప్రజలకు, జన సైనికులకు, జనసేన పార్టీ నాయకులకు, వీర మహిళలకు, స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు యువరాజు, టౌన్ కమిటీ అధ్యక్షులు రాజేష్, జిల్లా కార్యక్రమ కమిటీ సభ్యులు భానుచంద్రారెడ్డి, కార్వేటి నగర్ మండల ఉపాధ్యక్షులు సురేష్ రెడ్డి, కార్వేటి నగరం మండల ప్రధాన కార్యదర్శులు నరేష్, వెంకటేష్, మండల కార్యదర్శి ప్రతాప్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మునిరత్నం రెడ్డి, బిజెపి నాయకులు రోహిత్, ఓబీసీ అధ్యక్షులు మధు, యువమోర్చా అధ్యక్షులు గోపి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బడుకొండ దత్తత గ్రామమైన బొడ్డవలసలో జనసేన పాగ

**నెల్లిమర్ల (జనస్వరం) :** డెంకాడ మండలంలోని ఎమ్మెల్యే బడుకొండ దత్తత గ్రామమైన బొడ్డవలస పంచాయతీలో జనసేన పార్టీ రోజుకు చాప కింద నీరులా విస్తరిస్తుంది. అధికార పార్టీకి చెక్ పెట్టే విధంగా, అసమ్మతిగా ఉన్న అధికార పార్టీ నాయకులను కలుపుకొని జనసేన ముందుకు వెళుతుంది. లోకం మాధవి దూకుడికి తాళలేక అధికార పార్టీ నాయకులు ఆలోచనలో పడ్డారు. డెంకాడ మండలంలోని బడ్డువలస పంచాయతీలో, లోకం మాధవి జనసేన పార్టీ ఆత్మీయ సభ ఏర్పాటు చేసి అధికార వైసీపీ సర్పంచ్ ఎర్ర శ్రీను ప్రధాన అనుచరులు అయిన కోరాడ అప్పారావు,కోరాడ గౌరీ, చందాక గోపి, గేద్ధ అప్పలరాజు, రమేష్, ఎర్ర సాయి, సుమారు మరో 50 మంది అలాగే మిగతా పంచాయతీలు అయిన మోపాడ, తాళ్లవలస నుండి ముఖ్య నాయకులు. అట్టాడ నాగరాజు కంది తతి నాయుడు. కంది బంగారయ్య. సుమారు 30 గ్రామం నుండి లోకం మాధవి ఆధ్వర్యంలో జనసేన కండువా కప్పుకున్నారు. కోరాడ అప్పారావు మాట్లాడుతూ అధికార వైసీపీని వీడి జనసేన పార్టీలోకి చేరడానికి ముఖ్య కారణం పవన్ కళ్యాణ్ ఆశయాలు అలాగే తప్పు చేస్తే ప్రశ్నించే నైజం ఉన్న నాయకత్వ లక్షణాలు, అలాగే స్థానికంగా ఉన్న




లోకం మాధవి నాయకత్వం చూసి జనసేన పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ నాలుగేళ్ల వైసీపీ ప్రభుత్వం ప్రజలకు కష్టాలు మిగిల్చిందన్నారు. లోకం మాధవి మాట్లాడుతూ బొడ్డవలస గ్రామ ప్రజలు ఎవరికి భయపడవలసిన అవసరం లేదని తమకి అండగా జనసేన పార్టీ ఉంటుందని, తనకి ప్రజలందరూ ఒక అవకాశం ఇవ్వాలని నియోజకవర్గాన్ని ఒక మహానగరంగా తీర్చిదిద్దే బాధ్యతను తీసుకుంటానని పరిశ్రమలు తెచ్చి యువతకి ఉపాధి కల్పిస్తానని ప్రజలకు తెలియజేశారు. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను తెచ్చి ఉద్యోగాలు వేరే వారికి ఇచ్చి కాలుష్యం మనకి మిగిల్చారని మండిపడ్డారు. ప్రజలందరూ తనకి అవకాశం ఇస్తే నియోజకవర్గంలో చేపట్టబోయే మొట్టమొదటి కార్యక్రమం ప్రతి ఇంటికి రక్షిత మంచి నీటి కులాయి అని అలాగే చదువుకున్న ప్రతి యువతీ యువకులకు పరిశ్రమలో ఉద్యోగాలు రూపకల్పన చేస్తానని, బొడ్డువలస గ్రామ ప్రజలు సమస్య సర్వే నెంబర్ 8ను తాను పరిష్కరిస్తానని తమ పంచాయితీలో అభివృద్ధికి దోహదపడ తానని మాటిచ్చారు. వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన మాటలన్నీ బూడిదలో పోసిన పన్నీరు అని విమర్శించారు. జగనన్న కాలనీలో పెద్ద మోసమని ఎక్కడో ఊరి చివర స్మశానాలు, ప్రాంతాల్లో పేద ప్రజలకు స్థలాలు కేటాయించడం ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కోరాడ అప్పారావు, కోన శివ, కుమార్ డెంకాడ సీనియర్ నాయ కులు పైలాశం కర్, అట్టాడ ప్రమీల, బత్తుల.రామారావు. పిల్ల నాని. రమేష్, కే.రమేష్ భోగాపురం మండల జన సేన పార్టీ అధ్యక్షులు వందనాల రమణ, భోగాపురం సీనియర్ నాయకులు పల్లా రాంబాబు, పల్లంట్ల జగదీష్ జోగారావు, పూసపాటి రేగ మండలం సీనియర్ నాయకులు గుడివాడ జమ రాజు, నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## టీమ్ పిడికిలి పోస్టర్లు ఆవిష్కరణ



**పార్వతీపురం, (జనస్వరం) :** మన్యం జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో టీమ్ పిడికిలి పోస్టర్లు పార్వతీపురం మన్యం జిల్లా టీమ్ పిడికిలి కోఆర్డినేటర్, జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్ మత్స పుండరీకం ఆవిష్కరించారు. మీ మీ నియోజకవర్గం మండలాలు, వివిధ గ్రామాల్లోకి వెళ్లి ఆటోలకి, జనసమూహం ఉన్న ప్రాంతాల్లో ఈ పోస్టర్లు అతికించాలని మత్స పుండరీకం తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ టీమ్ పిడికిలి మండల కోఆర్డినేటర్లు కర్ణేన సాయి పవన్, నందివాడ పండు, ఉదయాన చర ణ్, కంటు రాంబాబు, కె.ప్రసాద్, జి.లోకేష్, మజ్జి శరత్ పాల్గొన్నారు.

## గ్రామాలకు బస్సులు నడపండి
### - జనసేన నాయకుల డిమాండ్



**సత్తుపల్లి (జనస్వరం) :** జనసేన పార్టీ సత్తుపల్లి నియోజకవర్గం ఇన్చార్జి బండి నరేష్ ఆధ్వర్యంలో వేంసూరు మండలంలో ఉన్నటువంటి శంభుని పాలెం, బీరంపల్లి విద్యార్థులు సమయానికి తగ్గట్టు బస్సులు నడపడం లేదని విద్యార్థులు కాలేజీకి సకాలంలో వెళ్లే విధంగా సమయానుకూలంగా బస్సు నడపాలని సత్తుపల్లి డిపో మేనేజర్‌కి వినతిపత్రం అందజేశారు. డిపో మేనేజర్ వెంటనే సానుకూలంగా స్పందించి విద్యార్థులకు కాలేజీకి సమయానుగులుగా రేపటి నుండి బస్సులు నడుపుతామని టైం టేబుల్ సెట్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు శరత్, ఆళ్ల నరేష్, జబీర్, ఆదిత్య, భాష తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి డాక్టర్ కందుల చేయూత

**విశాఖపట్నం (జనస్వరం) :** దక్షిణ నియోజకవర్గంలో పవనన్న ప్రజా బాట కార్యక్రమం విజయవంతంగా సాగుతుంది. నియోజకవర్గం జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో నిర్విరామంగా ఈ కార్యక్రమం కొనసాగుతుంది. శుక్రవారం నాటికి ఈ కార్యక్రమం 84వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో భాగంగా 39వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా పెర్రి వీధిలో మృతి చెందిన సీతమ్మ కుటుంబాన్ని ఆదుకున్నారు. ఆర్థికంగా సహాయం అనంతరం ఆయన మాట్లాడుతూ జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజల కష్టాలు తీరుతాయని చెప్పారు. వైసిపి పాలన పోవాలి, పవన్ కళ్యాణ్ అధికారంలోకి రావాలనే నినాదం ప్రజల్లో ఉందన్నారు. కచ్చితంగా వచ్చే ఎన్నికలలో అధికార మార్పు జరగడం ఖాయమని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం కోసం పవన్ కళ్యాణ్ కట్టుబడి ఉన్నారని చెప్పారు. ఆయన స్ఫూర్తితో తాము ప్రజలకు మంచి చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో జనసేన పార్టీ చాలా పటిష్టంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జీవీ నారాయణరెడ్డి, పద్మ, లలిత, దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ యువ నాయకులు కందుల కేదార్నాథ్, కందుల బద్రీనాథ్ పాల్గొన్నారు.



## నూతనంగా వీరమహిళలు చేరిక చాలా సంతోషకరం

**గుంటూరు (జనస్వరం) :** ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు సమక్షంలో నూతనంగా దివి అలివేలమ్మ ను పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వీరితో పాటు 25 మంది మహిళలు నూతనంగా పార్టీ తీర్థం తీసుకున్నారు. ఈ సందర్భంగా గాదె మాట్లాడుతూ.. గుంటూరు నగరంలో 33వ డివిజన్ వాస్తవ్యులు దివి అలివేలమ్మ ఆధ్వర్యంలో నూతనంగా 25 మంది మహిళలు, 100 పైగా యువత పార్టీలోకి చేరటం చాలా సంతోషకరమన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వీరమహిళలకు చాలా ప్రాధాన్యత కల్పించారని, వీరికి సముచిత గౌరవం కల్పించారని తెలిపారు. అదే స్ఫూర్తితో మా జిల్లాలో కూడా ప్రతి ఒక్క మహిళకు ప్రాధాన్యతనిస్తూ వారికి సముచిత గౌరవం కల్పిస్తున్నామన్నారు. సుమారు 25 మంది గృహిణులు పొన్నగంటి ధనలక్ష్మి, ఇమ్మడి శకుంతలాదేవి, శివాల శెట్టి నాగలక్ష్మి, తన్నీరు సుజాత, కణతం ధనలక్ష్మి, పార్వతి, ప్రేరణ మల్లేశ్వరి, దొడ్డ మంగమ్మ, శేషాని వీరమ్మ, మలిశెట్టి కుమారి, ఇమ్మడి శైలుష, ఇమ్మడి కోటేశ్వరమ్మ, హారిక, ఉగ్గిరాల శారద, చందు భూలక్ష్మి, శారదా, తన్నీరు పద్మావతి, ఐలం సుభాషిని, పొన్నగంటి ఉషారాణి, కుంట విజయమ్మలు పార్టీ సిద్ధాంతాలు నచ్చి అలాగే పవన్ కళ్యాణ్ చేసే మంచి పనులను గమనించి మేము కూడా పవన్ కళ్యాణ్ బాటలోనే నడవాలని వారు తలచి ఇలా జనసేన పార్టీలో చేరటం చాలా సంతోషకరమన్నారు. జనసేనకి వెన్నుముకల నిలబడుతున్న వీర మహిళలు అందరికీ నమస్కారాలు తెలుపుతూ భవిష్యత్తులో అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ని సీఎంగా చేసేవరకు మనమంతా కష్టపడి పార్టీకి పనిచేయాలని ప్రతి ఒక్కరిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కడప మాణిక్యాలరావు నారదాసు రామచంద్ర ప్రసాద్, కార్పొరేటర్లు: దాసరి లక్ష్మి, యర్రంశెట్టి పద్మావతి, శిఖా బాలు, నాగం అంకమ్మరావు, చింతకాయల శివ, మదులాల్, ఇమ్మడి రామకృష్ణ, చిదంబరం, నెల్లూరు రాజేష్, తన్నీరు గంగరాజు, సాయి పాల్గొన్నారు.



## రాచమల్లు నోరు అదుపులో పెట్టుకో : తాతంశెట్టి నాగేంద్ర

**రాజంపేట (జనస్వరం) :** ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని రాష్ట్ర జనసేన కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర హెచ్చరించారు. బుధవారం నాగేంద్ర విలేకరులతో మాట్లాడుతూ.. తాను ఒక ప్రజా ప్రతినిధిగా ఉండి, మా అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌ని కించపరుస్తూ ఒక బజారు మనిషి లాగా మాట్లాడడం తగదన్నారు. ప్రొద్దుటూరు నగరానికి ఈయన పొడిచింది ఏమీలేదని, నవరత్నాలు లాగే ఈయన నవదందాలు పేరుతో దోచుకోవడం తప్ప ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. గుట్కా, ఖైని, గంజాయి, మద్యము, క్రికెట్ బెట్టింగ్, ఇసుక మొదలగు అన్ని దందాలు చేసే ఎమ్మెల్యేగా ఘనత సాధించారని ఎద్దేవా చేసారు. పవన్ కళ్యాణ్ ఇంకో రెండు పెళ్లిళ్లు చేసుకోవాలని, అతను మగవాళ్ళను ఆడించలేదు, ఆడవాళ్ళను మాత్రమే అనే కించపరిచేలా మాట్లాడిన మీరు మైకుల ముందుకొచ్చి నోటికొచ్చినట్లు మాట్లాడారుగా ఇంతకీ మీరు ఆడ, లేక మగనా సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కనీసం ఎమ్మెల్యే ఇసుక దందా రికార్డ్ అవుతుందని పోలీసు సీసీ కెమెరాలు కూడా పని చేయకుండా చేసిన అవినీతి మీది అని తెలిపారు. మీరు గంభీరంగా పలికిన మార్కెట్టు, ఒక చేత్తో బేగం, ఒకచేత్తో పట్ట, రామేశ్వరం నుఒచి థర్మల్ రోడ్, పాల కేంద్రం, టెక్స్టైల్ హబ్, ఏమయ్యాయి వాటి మీద మీప్రతాపం చూపమన్నారు. పోలీసు అధికారులు, రిజిస్టర్ లాంటి అధికారులు ప్రొద్దుటూరు నగరానికి రావాలంటే నలభై నుండి యాభై లక్షలు రేటు కట్టిన వ్యక్తి రాచమల్లు అని ఘాటుగా స్పందించారు. పవన్ కళ్యాణ్‌పై అనవసరంగా నోరు పారేసుకుంటే మీ నేర చరిత్ర జిల్లాలో ప్రతి ఇంటికి బుర్రకథ లా వినిపిస్తామన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో ఉంచుకోవాలని హితవు పలికారు.



## పోలీసుల వైఖరి సరికాదు
### తెలంగాణ జనసేన నాయకులు ఖండన

**హైదరాబాద్ (జనస్వరం) :** ఒక గిరిజన మహిళ తన బిడ్డ పెళ్లి పనుల కోసం ఈ నెల ఆగస్టు 15వ తారీఖున హైదరాబాద్ కి వచ్చారు. అకారణంగా ఆ గిరిజన మహిళను పోలీసులు ప్రాస్టిట్యూట్ అని చెప్పి పోలీస్ స్టేషన్ కి తిస్కొచి రెండు రోజులు విచక్షణ రహితంగా ఆమె పై దాడి చేశరని, తన దగ్గర ఉన్న బంగారం, డబ్బులు కూడా తీసుకున్నారన్న విషయం జనసేన పార్టీ వైరా నియోజకవర్గ ఇంఛార్జి సంపత్ నాయక్ గారి దృష్టికి రాగానే వెంటనే ఎల్బి నగర్ పోలీస్ స్టేషన్‌కి వెళ్ళారు. బాధిత మహిళను పరామర్శించి, ఈ ఘటనకు పాల్పడిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టాలని జనసేన తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఎల్బి నగర్ నియోజకవర్గ ఇంఛార్జి సాయి శిరీష పొన్నూరు, ఓయూ నేత వినోద్ నాయక్, గిరిజన సంఘ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీ నేతల కనుసన్నల్లోనే డ్రగ్స్ మాఫియా

**గుంటూరు (జనస్వరం) :** విద్యార్థులను, యువకులను గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలకు బానిసలుగా మారుస్తున్న డ్రగ్స్ మాఫియా అంతా వైసీపీ నేతల కనుసన్నల్లోనే జరుగుతుందని జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి విమర్శించారు. గురువారం బాపట్ల జిల్లా మార్టూరు మండలం బొల్లాపల్లి టోల్ గేట్ వద్ద దొరికిన ప్రమాదకమైన మెదా ఫిటమైన్ డ్రగ్ కేసులో గుంటూరుకు చెందిన ప్రజాప్రతినిధి కుటుంబ సభ్యుడు ఉండటంపై ఆయన శుక్రవారం స్పందించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ఇప్పటికే గంజాయి వంటి మత్తుపదార్థాలకు బానిసలై యువకులు తమ జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని, అలాంటిది ఇప్పుడు బ్రౌన్ షుగర్ లాంటి మాదకద్రవ్యాల వ్యాపారాన్ని కూడా వైసీపీ నేతలు ప్రోత్సహిస్తే రాష్ట్రం ఏమైపోతుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలోనూ గుంటూరుకు చెందిన వైసీపీ ప్రజాప్రతినిధి నిషేధిత గుట్కా వ్యాపారాన్ని కొనసాగించిన ఆరోపణలు వచ్చాయన్నారు. కొన్ని నెలల క్రితం ఇదే ప్రజాప్రతినిధి కొడుకు, ప్రముఖ హొటల్ యజమాని కొడుకు నైజీరియన్ దేశస్థుడుతో కలిసి మాదకద్రవ్యాలను తయారు చేస్తూ పోలీసులకు చిక్కిన సంఘటన కూడా ప్రజలకు తెలిసిందే అన్నారు. దేవాదాయశాఖ భూములు, వక్ఫ్ భూములను సైతం అక్రమించుకునేందుకు ఏమాత్రం వెనుకాడని స్థితిలో ఆ వైసీపీ నేత కుటుంబ సభ్యులు ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు అదే ప్రజాప్రతినిధి తమ్ముడి కొడుకు మనిషిని క్రూరుడిగా మార్చే బ్రౌన్ షుగర్ వంటి ప్రమాదకర డ్రగ్ ని సప్లై చేయటం అత్యంత దుర్మార్గమని ధ్వజమెత్తారు. డ్రగ్స్ సేవించిన యువకులు ఎంతటి దారుణాలకు పాల్పడతారో కొన్ని నెలల క్రితం గుంటూరులో జరిగిన జంట హత్యలే ప్రత్యక్ష సాక్ష్యమన్నారు. కృష్ణా, గుంటూరు జిల్లాలలో ఉన్న పలు కాలేజీ విద్యార్థులు ఈ మాదకద్రవ్యాలకు బానిసై బంగారం లాంటి తమ భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన చెందారు. మరలా అధికారం వచ్చే అవకాశం లేదని దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలనే దురాశతో డబ్బుల కోసం ఉచ్చనీచాలు, పాపపుణ్యాలు మరచి ఎంతటి దుర్మార్గాలకైనా తెగించే స్థితికి వైసీపీ నేతలు చేరారని మండిపడ్డారు. ప్రజలు అధికారాన్ని ఇచ్చింది ప్రజల్ని మత్తుకి బానిసలుగా మార్చమనా అని ప్రశ్నించారు. వైసీపీ నేతలు చేస్తున్న దారుణాలు పరాకాష్టకు చేరాయని వారికి ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదన్నారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలపై పోలీసులు ఎప్పటికప్పుడు ఉక్కుపాదం మోపుతున్నా అధికార పార్టీ నేతల తీరుతో ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజానికి హానికరంగా, యువకుల, విద్యార్థుల భవిష్యత్ కు ప్రమాదకరంగా మారిన మాదకద్రవ్యాల వినియోగంపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తూ పట్టుబడ్డ వారిలో వైసీపీ నేత బంధువులున్నా, ఎంతటివారినైనా ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని పోలీసులను ఆళ్ళ హరి కోరారు.



## దున్నపోతు మీద వాన పడినా.. దోపిడీ గురించి కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకి చెప్పినా ఒకటే

**నెల్లూరు (జనస్వరం) :** జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, ఉపాధ్యక్షులు బద్దిపూడి సుదీర్ ఆధ్వర్యంలో మినగల్లు పాల తిప్ప లోని ఎర్ర మట్టి దిబ్బల అక్రమ తవ్వకాల పై నిరసన చేపట్టారు. కోవూరు నియోజకవర్గం, బుచ్చిరెడ్డిపాలెం మండలం, మినగల్లు గ్రామం. అక్కడి నుంచే ఎమ్మార్వోకి ఫోన్ చేసి వివరాలు అడగ్గా ఎమ్మార్వోని అడిగితే సెబి అధికారులు అడగమంటారు. సెబీ అధికారులను అడిగితే నాకు ఇసుక మాత్రమే తెలుసు.. మిగిలినది తెలియదు అంటాన్నారు. ఎవరు జవాబుదారితనం లేకుండా సమాదానం ఇచ్చారు. వారి వారి ఏరియాలో వారికి అనుమతి లేకుండా ఈ అక్రమ తవ్వకాలు దాదాపుగా 10 ఎకరాలు పైబడి పది పదిహేను అడుగులు లోతుకి తవ్వి తరలిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మినగల్లు సహజంగా ఏర్పడిన ఎర్రమట్టి దిబ్బలను అడ్డగోలుగా తవ్వి అక్రమ సంపాదన చేసుకుంటున్నారు. నియోజకవర్గ మొత్తం మీద అక్రమ తవ్వకాలు భారీగానే ఉన్నాయి సహజ వనరులను ఇష్టం వచ్చినట్లు తవ్వి ఇసుక గ్రావెల్ మట్టి కాదేది అనర్థం అన్నట్లుగా దేన్నైనా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. వాటి గురించి ప్రశ్నిస్తే దౌర్జన్యం దాడికి పాల్పడడం ఆనవాయితీగా మారింది.. తిరుమల లోని చిరుతల సంచారం కూడా సహజ వనరుల దోపిడీలో ఒక భాగమే అనిపిస్తుంది. అడవుల్లో ఎర్ర



చందనం భారీగా తరలించడం వల్ల జంతువులు భయపడి జనావాసంలోకి వస్తున్నాయని ఒక నివేదిక కూడా తెలిపింది. ప్రకృతి విలయాలకు కారణమవుతున్న వైసీపీ నాయకులు అయినా కూడా బుద్ధి లేదు. అధికారం రాంగానే అక్రమార్జన కు లైసెన్స్ ఇచ్చినట్టు ఉన్నట్టు ప్రవర్తిస్తున్నారు. ఇక మా కోవూరు పరిస్థితి అయితే దున్నపోతు మీద వాన పడినా దోపిడి గురించి కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న చెప్పిన ఒకటే పరిస్థితి ఇద్దరు వైఖరిలో చింతే కనపడదు. చిన్నారి లక్షిత మరణ వార్త విని విచారిస్తానన్న ఎమ్మెల్యే పాపను బలిగొన్న చిరుత దొరికిందంట.. మీరు విచారిస్తానంటే దాని బోన్ లోకి మిమ్మల్ని పంపుతాం లేదంటే ఆ పులిని మీ ఇంటికి పంపుతాం.. విచక్షణ వివరం లేని మీ మాటలకు ప్రజలు నవ్వుకుంటున్నారు. అదనంగా తిరుమల నడక యాత్రకు ఇస్తానన్న ఊత కర్రలను కూడా తోడు తీసుకెళ్లండి. జగనన్న స్టికర్ వేసున్న కర్రతో కొడితే పులి వెళ్లి పులివెందులలో పడాలి. పులుల సంచారం పెరిగితే కర్రలు కాదు కంచె వేస్తే సరిపోతుందని జ్ఞానం లేకుండా పోయింది. జింకలను కాపాడేందుకు వేసిన ఫెన్సింగ్ మనుషుల్ని కాపాడేందుకు వేయలేకపోతున్నారా..? స్త్రీలు వారి గౌరవం గురించి మాట్లాడడానికి మీకు అంతకు తగిన ప్రవర్తన లేదు. లేస్తే మా పెళ్లిళ్లు గురించి మాట్లాడుతారు మీ వారు ఎవరైనా ఆశపడి ఉంటే వారికి చెప్పండి ఆయన దగా పడిన ప్రజలను వెనుకబడిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజాక్షేత్రంలో శ్రమిస్తున్నారు.. బుచ్చి ఎమ్మార్వోకి అయితే ఈ తవ్వకాల గురించి ఎన్ని సార్లు చెప్పినా ఇంచి ప్రయోజనం కూడా ఉండదు. ఎంత త్వరగా ఇంటికి వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపిస్తే సహజ వనరులను అంత కాపాడుకోవచ్చు. అక్రమంగా వీరు తవ్వి తరలించటం వల్ల ప్రజలకు ఒక ట్రాక్టర్ మట్టి కావాలన్నా ఇసుక కావాలన్నా ధరలు ఆకాశాన్ని అంటే పరిస్థితి. ఎమ్మార్వో వారం రోజుల లోపల దీని కట్టడికి నిర్ణయం ప్రకటించకపోతే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి వీటి పరిష్కారం జరిగే వరకు కూడా జనసేన పార్టీ తరపున పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు సుధీర్ బద్దిపూడి, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, సాయి, షారు, కాసిఫ్, షాజహాన్, ఖలీల్, మౌనిష్, కేశవ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ఆదేశాలు కూడా బేఖాతరు

**నెల్లూరు (జనస్వరం) :** సహజ వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉంది, గమనించిన కోవూరు పరిధిలోనే విచ్చలవిడిగా ఇసుక, గ్రావెల్, మట్టి తవ్వి తరలిస్తున్నారు. గతంలో వచ్చిన వరదల వల్ల ఎన్నో గ్రామాలు మునక కు గురి అయ్యాయని నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ అన్నారు. ఎవరిని ప్రశ్నించినా కూడా తమ పరిధిలో లేదని తప్పించుకునే ప్రయత్నం చేస్తూ, స్థానిక నాయకులు వత్తాసు పలుకుతున్నారే కానీ ఎవరు సహకరించి చర్యలు తీసుకుని కట్టడి చేసిన పరిస్థితి కనబడడం లేదు.అధికారులు తలుచుకుంటే సాధించని పని ఏమీ లేదు.ప్రత్యక్ష సాక్షాలు కల్ల ఎదురుగా ఉంటే వాటిని తవ్విన వారెవరో కనిపెట్టడం పెద్ద పనేమీ కాదు. ఈ విషయమై ఒక సర్పంచ్ పోరాటం చేస్తే అతనిపై అక్రమ కేసులు బనాయించారు. గతంలో వచ్చిన వరద వల్ల మా ఊరు మునిగిపోయి కనీసం అన్నం పెట్టే దిక్కు కూడా లేరు. మేము ఎవరికి చెప్పుకోవాలని సర్పంచులు వాపోతున్నారు. గ్రామ సర్పంచులు




అధికారాలను నిర్వీర్యం చేస్తూ రావలసిన నిధులు రాకుండా గాంధీజీ గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని దూరం చేస్తున్న ఈ నాయకత్వాన్ని తరిమికొట్టాలి. పై పెచ్చుతవ్వుకుంటే నష్టం ఏమిటి అని కొంతమంది అధికారులు అడుగుతున్నారు. గ్రామాల్లో దొరికే ఇసుక గ్రావెల్ మట్టి అక్రమంగా తవ్వి కనీసం రెవిన్యూ కూడా గ్రామాలకు ఇవ్వకుండా రాకపోకలతో రాక పోకలకి ఉన్న దారులను అస్తవ్యస్తం అవుతున్నాయి. గ్రీన్ ట్రిబ్యులర్, సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం 110 ఇసుకరీచుల తవ్వకాలు ఆపేయమని ఆదేశాలు ఉండగా, యదేచ్చగా నిబంధనలు ఉల్లగిస్తూ అక్రమంగా తవ్వుకు తరలిస్తూనే ఉన్నారు. నేడు మనం చేస్తున్న తప్పులు భావి తరాలకు శాపాలుగా మిగులుతాయి. మినగల్లు గ్రామంలో డంపింగ్ యార్డ్ బిల్లు చూపి ఇసుక రీచుల్లో ఇష్టం వచ్చినట్లు అడ్డగోలుగా తవ్వకాలు జరుపుతున్నారు. వీరిని అరికట్టేది ఎవరు ? సహజ వనరుల దోపిడీ అరికట్టాలి ఇకనైనా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి ప్రకృతి వైపరీత్యాలకు గ్రామాలు బలికాకుండా చూడాల్సిన పరిస్థితి ఉంది. సహజ వనరులు కాపాడాలన్నా అక్రమ మైనింగ్‌ను అరికట్టాలన్నా ప్రజా ప్రభుత్వం జనసేన అధికారంలో వస్తేనే పవన్ కళ్యాణ్ సారధ్యంలోనే వీరి ఆగడాలను ఆపగలం అనిపిస్తుంది. సహజ వనరుల ను కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడికి ఉంది. స్థానికంగా ఉన్న గ్రామస్తులు వీటిని నిలదీయండి అండగా జనసేన పార్టీ ఉంటుంది గతంలో జరిగిన ప్రకృతి విపత్తులను తలుచుకొని అవి మరింత ఉధృతం కాకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉంది. మీ పారాటానికి మేము తోడుంటాం నిలబడి నవ సమాజ నిర్మాణానికి నడుం బిగించండని అన్నారు.

## జనసేన కంప్లైంట్ పై కూడా కేసులు కట్టాలి

**పార్వతీపురం (జనస్వరం) :** జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇచ్చిన కంప్లైంట్ పై కేసులు కట్టాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. బుధవారం ఆ పార్టీ రాష్ట్ర నాయకులు బాబు పాలూరుతో పాటు జిల్లా నాయకులు వంగల దాలినాయుడు, అన్నా బత్తుల దుర్గాప్రసాద్, గార గౌరీ శంకర్, ఖాతా విశ్వేశ్వరరావు, బలిజిపేట మండల అధ్యక్షులు బంకురు పోలినాయుడు, బంకురు రమేష్, శంకర్రావు, పవన్, సీమల సతీష్ తదితరులు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను కలిసి ఇటీవల బలిజిపేట మండలం బల్లి గ్రామంలో చోటు చేసుకున్న వైసీపీ, జనసేన పార్టీ నాయకులు మధ్య జరిగిన గొడవపై చర్చించారు. ఈ సందర్భంగా జరిగిన గొడవలో వైసీపీ వాళ్లు ఇచ్చిన కంప్లైంట్‌పై జనసేన పార్టీ నాయకులపై కేసులు నమోదు చేశారని, అదే జనసేన పార్టీ నాయకులు వైసిపి వాళ్ళు పై ఇచ్చిన కంప్లైంట్ ను పరిగణలోకి తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు మధ్య జరిగిన గొడవలో కేవలం



అధికార పార్టీ ఇచ్చిన కంప్లైంట్‌పై కేసులు నమోదు చేస్తున్నారని జనసేన పార్టీ నాయకులు ఇచ్చిన కంప్లైంట్‌పై కేసులు నమోదు చేయడం లేదన్నారు. అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు చేస్తున్న అన్యాయాలు, అక్రమాలు, అవినీతిని ప్రశ్నిస్తుంటే జనసేన పార్టీ నాయకులు, జన సైనికులపై పోలీసు భూతాన్ని చూపి భయపెడుతున్నారన్నారు. అలాగే చదువుకున్న వారిని కావాలనే కేసుల్లో ఇరికిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా కొంకిడివరం తగాదాను ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే పార్వతీపురం మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్ పర్సన్ భర్త జన సైనికుడు వంగల దాలి నాయుడు సెల్ఫోన్ నేలకు కొట్టి బూతులు తిట్టిన సందర్భంలో ఇచ్చిన ఫిర్యాదు ను పోలీసులు కనీసం పట్టించుకోలేదని, కనీసం ఆయన్ని స్టేషన్కు పిలిపించే ధైర్యం చేయలేదన్నారు. కొంతమంది పోలీసు అధికారులు, సిబ్బంది అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో పనిచేస్తున్నారని జిల్లాలో ఆ పరిస్థితి లేకుండా చూడాలన్నారు. ప్రజా ప్రతినిధులకు ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే దాడులకు ఎగబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ఇకపై సమస్యలు అడిగేటప్పుడు ఒకరు వీడియో తీయాలని సూచించారు. ఈ విషయమై బాబు పాలూరు మాట్లాడుతూ వీడియోలు తీస్తుంటే స్వయంగా ఎమ్మెల్యేలే పోలీసుల సమక్షంలో జనసైనికుల దగ్గర నుంచి సెల్ ఫోన్లు లాక్కోవడం చాలా అప్రజాస్వామికంగా ఉందని చెప్పారు. ఇకపై అధికార పార్టీ నాయకులు ఆగడాలకు చెక్ చెప్పాలని కోరారు. ఈ సందర్భంగా వారు ఎస్పీకి వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై తగు చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసైనికులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**కూకట్ పల్లి (జనస్వరం) :** బహుజన విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గంలోని బాలానగర్‌లో వారి విగ్రహానికి జనసేన పార్టీ రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధారాం రాజలింగం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేమూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ పాపన్న గౌడ్ తెలంగాణ తొలిరాజు, బహుజన రాజ్యాధికార పోరాడిన యోధుడు మొగలాయి దౌర్జన్యాలను ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ గద్దం నాగరాజ కిషోర్, కొల్లా శంకర్, తుమ్మల మోహన్ కుమార్, వేముల మహేష్, నాగేంద్ర మరియు బాలనగర్ జనసేన పార్టీ నాయకులు ఎస్.కె.నాగూర్, నరేష్ వెంకట్రావు, రాము జనసైనికులు పాల్గొన్నారు.



# గంజాయి సమస్యలను తీర్చలేని వైసిపి ప్రభుత్వం



**విజయవాడ (జనస్వరం) :** ఇంటింటికి రాబోయే జనసేన ప్రభుత్వం రెండో విడతలో భాగంగా 55వ డివిజన్లోని వించిపేట సిఎస్ఐ చర్చి వద్ద నుండి ప్రారంభించి కొండ ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ముఖ్యంగా చర్చి సెంటర్ వద్దనుండి కొండ ప్రాంతంలో ఇంటింటికి పర్యటిస్తూ ఉంటే ప్రతి ఒక్కరు కూడా మాకు సమస్యలే చెప్పుకొస్తున్నారని ముఖ్యంగా ఇక్కడ వున్నటువంటి టిఎస్పి వీధికి ర్యాంపు ఏర్పాటు చేయాలని ప్రతి ఒక్కరు కూడా మాకు చెప్తున్నారని ఇక్కడ ర్యాంపు లేకపోవడం వలన అనారోగ్యం చెందిన వారిని, గర్భిణీ స్త్రీలను హాస్పటల్కు తీసుకెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు గురవుతున్నామని ఇక్కడ ప్రజలందరూ కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా ఇక్కడ ఉన్నటువంటి వాటర్ ట్యాంక్ కు రక్షణ లేదని ఇక్కడ గంజాయి బ్యాచ్ విచ్చలవిడిగా సంచరిస్తూ, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఎవరైనా వాటర్ ట్యాంకు దగ్గరకి రావడానికి సాహసించ లేని పరిస్థితి అని ఇక్కడ ఉన్నటువంటి వాటర్ ట్యాంక్ కి వాచ్మెన్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అదే విధంగా ఈ వాటర్ ట్యాంక్ క్లీనింగ్ చేయక పట్టేసి త్రాగునీరు కలుషితం అవుతుందని ముఖ్యంగా ఇక్కడ ఉన్నటువంటి వాటర్ ట్యాంక్ ని క్లీనింగ్ చేసి తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలందరూ కూడా పెద్ద ఎత్తున కోరుతున్నారని అదే విధంగా ఈ కొండ దిగువున వున్న కనకదుర్గ గుడి దగ్గర ఉన్నటువంటి ఎలక్ట్రికల్ పోల్ తుప్పు పట్టేసి ప్రమాద స్థితిలో ఉందని వర్షం కురిసిన సమయంలో పక్కన వున్న ఇళ్ళకి షాక్ కొడుతుందని దీనిపై స్థానిక కార్పొరేటర్కి చెప్పుకున్న కనీసం స్పందించ లేదని ప్రజా సమస్యల మీద స్పందించలేనటువంటి కార్పొరేటర్ ఉండి దేనికని అదేవిధంగా స్థానిక కార్పొరేటర్ అయినటువంటి బుల్లా విజయ్ కుమార్ ఇంటికి కూతవేటు దూరంలో ఉన్నటువంటి అమ్మవారి గుడి వద్ద మురుగునీరు బయటికి వచ్చి గుడి పరిసర ప్రాంతాలను అపరిశుభ్రం చేస్తూ ఉంటే కనీసం కార్పొరేషన్ కార్మికులు చెప్పి చర్యలు తీసుకోలేకపోతున్నారంటే మీరు కార్పొరేటర్ గా గెలిచి దేనికని స్థానిక ప్రాంతంలో ఉండే చిన్న సమస్యలనే పరిష్కారం చేయలేని పరిస్థితిలో స్థానిక కార్పొరేటర్ ఉన్నారని, అదేవిధంగా ఈ పర్యటనలో చాలామంది మహిళల పెన్షన్ తీసేసారని ఇళ్ల పట్టాలు ఇస్తామని చెప్పి మాకు ఇంత వరకు ఎక్కడ ఇళ్ళు ఇస్తారో చూపించలేదని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, ఆధార్ కార్డులో వయసును ప్రామాణికంగా తీసుకుని పథకాలు తొలగిస్తున్నారని వైసిపి ప్రభుత్వంలో పథకాలు ఎవరికి అందట్లేదని కేవలం వారు పథకాలు ఇస్తున్నామని ప్రచారం చేసుకుంటున్నారని, వైసిపి ప్రభుత్వంలో అవినీతి బాగా అభివృద్ధి జరిగిందని వైసీపీ ప్రభుత్వంలో కేవలం వైసిపి నాయకులు ఆర్థికంగా అభివృద్ధి చెందారే తప్ప ప్రాంతాలు ఏ మాత్రం అభివృద్ధి చెందలేదన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆకుల రవిశంకర్, మొబీనా, అల్లం నాగ రమేష్, టీ.భరత్, మల్లెపు విజయలక్ష్మి ఏలూరు సాయి శరత్, పొట్నూరి శ్రీనివాసరావు, రెడ్డిపల్లి గంగాధర్, స్టాలిన్ శంకర్, బుట్టా సాయి, సావింగ్కార్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

# గాంధీ విగ్రహాన్ని మాయం చేసిన గాడ్సే ఎవరు ?

కనీసం నీకు సిగ్గనీ పించడం లేదా అని, గాంధి విగ్రహం కాపాడలేని పనికిమాలిన మీరు మున్సిపల్ కమిషనర్డా ఉండడం ఎందుకు అని మీరు స్థానిక ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావుకి వత్తాసు పలక డం దుర్మార్గం అని వెల్లంపల్లి శ్రీనివాసరావు పెద్ద ఎత్తున ఆర్యవైశ్య సంఘాల నుంచి రోశయ్య విగ్రహం ఏర్పాటు చేస్తానని చెప్పి డబ్బులు కొట్టేసి వాటిని దోచుకుని గాంధీ విగ్రహం కలిగించి రోశయ్య విగ్రహం ఏర్పాటు చేసి డబ్బు లు కోసం మహాత్మా గాంధీని అవమానించారని, ఆనాడు డబ్బుల కోసం మూడు సింహాలను మాయం చేసిన ఎమ్మెల్యే ఈనాడు గాంధీ విగ్రహం మయం చేశారని, నీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే గాంధీ విగ్రహం మాయమైన విషయంలో స్పందించే వాడివని నువ్వు ఈ ఘటనలో స్పందించకపోవడం చూస్తుంటే గాంధీ విగ్రహం మాయమైన ఘటనలో నీ పాత్ర కచ్చితంగా ఉందని, మేము పోలీస్ కమిషనర్ అపాయింట్మెంట్ తీసుకుని గాంధీ విగ్రహం మాయమైన ఘటనపై విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని ఫిర్యాదు చేస్తామని గాంధి విగ్రహం మాయం చేసిన గాడ్సే ని కటినంగా శిక్షించాలని మేము జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొరగంజి వెంకటరమణ, పొట్నూరి శ్రీనివాసరావు, ఆకుల రవిశంకర్, రెడ్డిపల్లి గంగాధర్, నల్లబెల్లి కనకారావు, మల్లెపు విజయలక్ష్మి, తిరపతి అనూష, ఎం హనుమన్, నేమని సంజీవరావు, వెన్న శివశంకర్, ముబీనా, బోట్టా సాయికుమార్, సాబీంకర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ నడుం బిగించాలి



**విజయనగరం (జనస్వరం) :** మాజీ రాజ్యసభ సభ్యులు, పద్మభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు వారోత్సవాల్లో భాగంగా గురువారం డెంకాడ మండలం, పెదతాడివాడ గ్రామ పంచాయతీలో జిల్లా చిరంజీవి యువత, అంజనీపుత్ర చిరంజీవి ప్రజాసేవాసంఘం ఆధ్వర్యంలో జిల్లా చిరంజీవ యువత ముఖ్య ప్రతినిధి, జనసేన పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ తుమ్మి లక్ష్మీ రాజ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ప్రముఖ సంఘ సేవకులు, మెగా ఫ్యామిలీకి మెగా వీరాభిమాని, జనసేన పార్టీ సీనియర్ నాయకులు గురాన అయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగాఫ్యామిలీ అభిమా నులకు ఆరాధ్యదైవం పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజును పురష్క రించుకుని మొక్కలు నాటడం ఎంతో అభినందనీయమని, పర్యావరణ పరిర క్షణ కోసం ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ప్రతీ మెగా ఫ్యామిలీ అభిమాని వారివారి పుట్టినరోజు నాడు ఒక్క మొక్కైనా నాటాలని, బహుమతులుగా మొక్కలు ఇవ్వాలని తెలిపారు. అనంతరం జన సేన నాయకురాలు తుమ్మి లక్ష్మీరాజ్ మాట్లాడుతూ ఆరాధ్యదైవాలు చిరంజీవి, పవన్ కళ్యాణ్ను ఆదర్శంగా తీసుకొని వారి పుట్టినరోజులను హంగులు ఆర్భాటాలకు పోకుండా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేస్తుంటామని, మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకుంటామన్నారు. రాష్ట్ర గిరిజన నాయకులు, జనసేన నాయకులు తుమ్మి అప్పలరాజు దొర, యువనాయకులు మదేటి బుజ్జి, జానకిరామ్, బీ.లింగం, లక్ష్మణ్, పొన్నగంటి గణేష్, బాబు, పొంతపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# చిరంజీవి యువత ఆధ్వర్యంలో సర్వమత ప్రార్ధనలు



**విజయనగరం (జనస్వరం) :** పద్మభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లోని భాగంగా శనివారం జిల్లాలోని చిరంజీవి యువత, అంజనీపుత్ర చిరంజీవి బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపకడు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు(బాలు) ఆధ్వర్యంలో కోట వద్దఉన్న డంకే షావలీ బాబా దర్గా లోని, హనుమాన్ జంక్షన్ వద్దనున్న సిమ్స్ చర్చ్ లోని, హనుమాన్ జంక్షన్ లో ఉన్న చిన్నాఆంజనేయ స్వామి గుడిలో మెగాస్టార్ చిరంజీవి, మెగా ఫ్యామిలీ అభిమానులు, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. పార్టీ నాయకులు లాలిశెట్టి రవితేజ, జనసేన యువ నాయకుడు, జనసేన కార్పొరేట్ అభ్యర్థి హుస్సేన్ ఖాన్, జనసేన కార్పొరేట్ అభ్యర్థి చందు, పార్టీ యువ నాయ కులు, చిరంజీవి యువత ప్రతినిధులు ముదిలి శ్రీనివాసరావు, సన్నిధి మధు సూదన రావు, భవానీ, అలీ, వినయ్, వాసు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక రీచ్ లు అడ్డగింత



**ఆత్మకూరు (జనస్వరం) :** అనంతసాగరం మండలం, పడమటి కంభంపాడు ఇసుక రీచ్లో అక్రమంగా తరలిస్తున్న ఇసుకను జనసైనికులతో కలిసి అడ్డు కున్న నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ దొంగ బిల్లులతో పడమటి కంబంపాడు ఇసుక రీచ్ నుం డి ప్రతిరోజు వందల సంఖ్యలో లారీలతో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. సీఎం జగన్ అధికారంలోకి రాగానే కొత్త ఇసుక విధానం అంటూ అప్పటి వరకు ఉన్న ఉచిత ఇసుకపాల్సిని నిలిపివేశారు. రాష్ట్రంలోని మొత్తం ఇసుక రీచ్లను ఒకే ఒక్క కంపెనీకి అప్పగిస్తూ జగన్ సర్కారు తెచ్చిన ఇసుక విధానం మే 13తో ముగిసింది. ఆ తరువాత ప్రభుత్వం కొత్తగా ఎవరికి కాంట్రాక్టు ఇవ్వలేదు. టెండర్లు పిలవలేదు. గతంలో లాగా ఉచిత ఇసుక పాలసీ కూడా అమలులో లేదు. మరి ఇసుకను ఎవరు తవ్వుకు వెళ్తున్నారు. ఆదాయం ఎవరికి పోతుంది. ఈ దోపిడీని వెంటనే అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఉదయగిరి రవి, దాడి బాను కిరణ్ మావిళ్ళ ఆనంద్ తదితరులతో కలిసి జనసైనికులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితులకు ఆర్థిక భరోసా



**పెందుర్తి (జనస్వరం) :** కొన్ని నెలలుగా శ్రీకాకుళం వాస్తవ్యులు వాలంటరీ చిరంజీవి 8 నెలల పుత్రిక బోన్ క్యాన్సర్తో బాధపడుతూ విశాఖపట్నంలో గాంధీ క్యాన్సర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని జన్మదిన సందర్భంగా పెందుర్తి నాయకులు బలగ వైకుంఠ రావు పవన్ పుత్ర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో వారి కుటుంబానికి హార్దిక భరోసాతో పాటు భవిష్యత్తులో మీకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా నా నుంచి పార్టీ నుంచి మీకు ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు మజ్జి భాస్కరరావు, పార్టీ నాయకులు కంచిపాటి మధు, వబ్బిన జనార్ధన శ్రీకాంత్, మెండా సతీష్ పాల్గొన్నారు.

# జగ్గు బాయ్ అండ్ కో.. గోడ పత్రికలను ఆవిష్కరణ



**మదనపల్లి (జనస్వరం) :** ప్రభుత్వ పాలనలో నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్ర అభివృద్ధికి అదేవిధంగా ప్రజలకు ఉపయోగపడే పనులు ఏవి చేయకపోగా కనీసం మౌలిక సదుపాయాలు కల్పించని పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది అలాగే జూన్లో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వారాహి విజయాత్ర మొదలు పెట్టిన నాటి నుండి నేటి విశాఖ పర్యటన వరకు రాష్ట్రంలో జరుగుతున్న ప్రభుత్వ వైఫల్యాలు గురించి ఎన్నో విషయాలు వచ్చినప్పటికీ వాటన్నిటికీ ఒకే సమాధానం పవన్ కళ్యాణ్ మూడు పెళ్లిళ్లు దత్తపుత్రుడు ఈ సమాధానం మాత్రమే ప్రభుత్వం వైపు నుండి వినిపిస్తుంది అది కూడా ముఖ్యమంత్రి సమాధానం ఇవ్వకపోగా ప్రభుత్వం లోని ఇతరులు తమ ఇష్టం వచ్చినట్టు ప్రెస్మీట్లు పెట్టి సమాధానం ఇవ్వటం అనేది యావత్ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. తొందరలోనే వైసీపీకి సరైన బుద్ధి చెప్పి ప్రభుత్వాన్ని గద్దర్గించడం ఖాయం ఈ విషయాన్ని పోస్టర్ ద్వారా విడుదల చేసి వాహనాలకు అంటించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధా న కార్యదర్శి దారం అనిత మదనపల్లి సీనియర్ నాయకులు దారం హరి ప్రసాద్ జనసేనాని టీం అధ్యక్షులు గుమ్మిశెట్టి గోపాలకృష్ణ, టీం సభ్యులు పాల్గున, రాజు, జనసేన మదనపల్లి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి, అదేవిధంగా యూత్ వింగ్ నాయకులు ఆయాజ్, హర్ష, నాగేంద్ర, సోను, గణేష్, ధరణి, భాష, నరేష్, జాఫర్, సాయి, బాలాజీ, నాగ రాజు, నరేష్ కుమార్ రెడ్డి, అరవింద్, రేవంత్ పాల్గొన్నారు.

# జనసైనికుని కుటుంబానికి పరామర్శ

**సత్తెనపల్లి, (జనస్వరం) :** రాజుపాలెం గ్రామంలో వల్లం శెట్టి శివమ్మ గారు కొద్దిరోజుల క్రితం మరణించారు. ఈ విషయాన్ని సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు బొర్రా వెంకట అప్పారావుకి తెలియజేయగా వడ్డవలిలోని వారి గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. పార్టీ వారికి అండగా ఉంటుందని తెలియజేశారు. రాజుపాలెం మండల అధ్యక్షులు తోట నరసయ్య, సత్తనపల్లి ఏడవ వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు బత్తుల కేశవ, సత్తెనపల్లి రూరల్ మండల అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు, రాజుపాలెం గ్రామ అధ్యక్షులు నారం శెట్టి కోటేశ్వరరావు, అనుపాలెం జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు తోట, లక్ష్మీ నారాయణ పెమ్మా రమేష్, తోట ముసలయ్య, గోపి, మైనారిటీ నాయకులు జాన్ పీరా, గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుల అనుచిత వ్యాఖ్యలు సరికాదు

**పార్వతీపురం (జనస్వరం) :** బలిజిపేట మండలం, బర్లి గ్రామానికి సంబంధించిన వైసిపి నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలు, జనసేన నాయకుడిపై చేసిన భౌతిక దాడికి సంబంధించి, వైసిపి నాయకులపైన 10 రోజుల క్రిందట ఇచ్చిన ఫిర్యాదుకు వైసిపి ఎమ్మెల్యే ప్రోద్బలంతో పోలీసులు ఎఫ్ఐఆర్ కట్టనందున జనసేన రాష్ట్ర కార్యదర్శి బాబు పాలూరు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఎస్పీకి, 1902కి ఫిర్యాదు చేశారు. అదేవిధంగా గలావిల్లి గ్రామానికి సంబంధించి సాయికుమార్ అనే పూజారి తమ వారసత్వంగా వచ్చిన ఇంటి స్థలంలో, నిన్న ఇళ్లు పునాదులు తీస్తే, వైసిపి తూర్పు కాపు కార్పోరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ వర్గం చొరబడి ఈ స్థలం నీది కాదు అని చెప్పి అడ్డుకున్నట్లు తెలిపారు.

జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బాబు పాలూరు, స్థానిక మండల నాయకత్వం ఎమ్మార్వోని కలిశారు. ఎమ్మార్వో సానుకూలంగా స్పందించి ఆ స్థలం పూర్తి వివరాలు ఎంక్వయిరీ చేసి పూజారి సాయికుమార్ కి అప్పజెబుతామని హామీ ఇచ్చారు.

# జనసైనికుడి కుటుంబానికి అండగా అతికారి దినేష్

**రాజంపేట (జనస్వరం) :** నందలూరు మండలానికి చెందిన జనసైనికుడు యెద్దల నరసింహా వాల తల్లి కడపు క్యాన్సర్తో కొద్ది రోజులుగా బాధపడుతు చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న యువ నాయకుడు అతికారి దినేష్ జనసైనికుడు నరసింహా వాళ్ల ఇంటికి వెళ్లి వాళ్ల అమ్మను పరమర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ధైర్యం చెప్పి రు.10వేలు అర్థిక సాయం చేశారు. జనసైనికుడు నరసింహాతో అతికారి దినేష్ మాట్లడుతూ ఇప్పుడే కాదు భవిష్యత్తులో కూడ మీకు మీ కుంటుంబానికి అండగా వుంటానని మీకు ఏ అవసరం వచ్చిన నన్ను సంప్రదించండి అని భరోసా ఇచ్చారు. నందలూరు మండల జనసేన నాయకురాలు కొట్టే మణెమ్మ, జనసేన నాయకులు ఉల్లి ఉపేంద్ర, మంకు వెంకటేశ్, మస్తాన్ రాయల్, రామకృష్ణ, కొట్టే హరి, ఆకుల శివ, సాని పాయి జనసేన నాయకుడు గుగ్గిళ్ళ నాగర్జున, హేమంత్, పోలిశెట్టి శ్రీను, రవి తదిరులు పాల్గొన్నారు.

